నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26, జనవరి 2024
16 పేజీలు



## అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్ హరిచందన



16లో...



- రంగులమయం వెనుక దాడి ఉన్న విషతుల్యం
- చిరుతిళ్లకు ఆకర్షితులవుతున్న చిన్నారులు
- నాణ్యతకు తిలోదకాలు

ప్రస్తుతం మనిషి జీవన విధానమే ఓ యాంత్రికమైపోయింది. ఆరోగ్యం గూర్చి పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. శారీరక శ్రమ కూడా తగ్గుతుంది. ఆకలి తీర్చుకోవడానికి ఎక్కడ పడితే అక్కడ విరివిగా లభించే జంక్ ఫుడ్స్‌ను ఆహారంగా తీసుకుంటున్నారు. ఫలితంగా అనేక వ్యాధులతో పాటు అనారోగ్య సమస్యలకు గురవుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు.

# బాల్యంపై తిను'బండ'రాళ్లు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : ఆకర్షణీయంగా రంగు రంగుల తినుబండారాలు కనులకు అందంగా కనిపిస్తూ పిల్లలతో పాటు పెద్దలకు నోట్లో నీరూరేలా నేడు మార్కెట్‌లో వివిధ రకాల రంగు రంగుల చిరుతిళ్లు లభ్యమవుతున్నాయి. పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు పుట్టగొడుగుల్లా తమ వ్యాపారాలను విస్తరించేస్తున్నారు. పిల్లలు ఆకర్షితులయ్యేలా చిరుతిళ్ల ప్యాకెట్లను రంగు రంగుల కవర్లలో ప్యాకింగ్ చేస్తున్నారు. విక్రయాలపై ఉంచిన శ్రద్ధ నాణ్యతపై చూపడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# ప్రభుత్వ భూములు హాంఫట్ !

- రెవెన్యూ అధికారుల హెచ్చరికలు సైతం బేఖాతర్
- హెచ్చరిక బోర్డును ధ్వంసం చేసి మరీ కబ్జా
- ఏకంగా 50 ఫీట్ల రోడ్ల నిర్మాణం
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

చింతపల్లి, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటంపల్లి (తీదేడు) గ్రామశివారులో రాజ్యనాయక్ తండా నుండి తిరుమలాపురం వెళ్ళే దారిలో శ్రీ వెంకటేశ్వర కాటన్ మిల్లు ఎదురుగా ఉన్న 389 సర్వే నెంబర్ ప్రభుత్వ భూములపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది. ఈ సర్వే నెంబర్‌లో సుమారు 39 ఎకరాల 26 గుంటల ప్రభుత్వ భూమి ఉండగా 13 ఎకరాల 10 గుంటలకు కొందరు లావణ్య పట్టా కలిగి ఉన్నారు. మిగిలిన 26 ఎకరాల 16 గుంటల భూమిలో కొందరు అక్రమంగా చొరబడి గుట్టను చదును చేపి సుమారు 2 ఎకరాల విస్తీర్ణంలో ఏకంగా 50 ఫిట్ల రోడ్డును నిర్మించి యద్దేశ్చగా కబ్జాకు పాల్పడ్డారు. 2వ పేజీలో...

## రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న కలెక్టర్




ప్రభాతవార్త సూర్యాపేట: బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ 2024 రాష్ట్రస్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు గురువారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో గౌవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. శాసనసభ ఎన్నికల నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు గాను గుర్తించి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎలక్టోరల్ ప్రాకీస్ విభాగం కింద రాష్ట్రస్థాయి అవార్డుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆయనను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్‌ను అభినందించారు. శాలువాలతో సన్మానించారు. అదనపు కలెక్టర్లు సీహెచ్. ప్రియాంక, వెంకట్‌రెడ్డితో పాటు జిల్లా అధికారులు కలెక్టర్ చాంబర్‌లో ఆయనను కలిసి అభినందించి సన్మానించారు.



# ప్రభుత్వ భూములు హాంఫట్ !

మొదటి పేజీ తరువాయి

గతంలో కూడా అలాగే జరిగితే అప్పటి తహసిల్దార్ విశాలాక్షి దృష్టికి కొందరు విలేకర్లు తీసుకెళ్ళగా పనులను అడ్డుకొన్నారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి క్రయ విక్రయాలకు, కబ్జాలకు తావులేదని, అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారుల ఆదేశాలను అతిక్రమిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారుల హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ కొందరూ అక్రమార్కులు అక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ధ్వంసం చేసి కంపపొదల్లో పడేసి కబ్జా పర్వానికి తెరలేపారు. ఏ మాత్రం చట్టమంటే భయం లేకుండా ప్రభుత్వ భూమిని చదును చేసి ఏకంగా 2 ఎకరాల భూమిలో 50 ఫిట్ల రోడ్డును నిర్మించుకున్నారంటే అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని



మండల ప్రజలు నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడి, ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బాల్యంపై తిను 'బండ'రాళ్లు

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో చిరుతిళ్ల వ్యాపారాన్ని మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నచందంగా కడుపునిండా భోజనం కూడా చేయడం లేదని పలువురు చిన్నారుల తల్లిదండ్రులు వాపోతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో పిల్లలు అనారోగ్యం భారిన పడి ఆస్పత్రి పాలయ్యే అవకాశం ఉందని పిల్లల వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గడువు ముగిసిన అమ్మకాలు....**

పట్టణంలోని కొన్ని దుకాణాల్లో గడువు ముగిసిన తినుబండారాలను కూడా యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. దుకాణాల్లో కొనుగోలు చేసిన చిరుతిళ్ల ప్యాకెట్లను పరిశీలించగా కాలం చెల్లిన ప్యాకెట్లు కన్పించొట్ల దర్శనమిస్తున్నాయి. దుకాణాదారులు ఏమాత్రం పట్టించుకోకుండా గడువు ముగిసిన వాటిని కూడా విక్రయిస్తున్నారు. నాణ్యమైన వస్తువులు అమ్మేలా చూడటంతో పాటు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న పలు కంపెనీల నాసిరకం తినుబండారాలను నియంత్రించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**పిల్లలపై తీవ్ర దుష్ప్రభావం....**

ప్యాకింగ్ కవర్లలో తక్కువ ధరకు లభించే కల్తీ తినుబండారాలతో పిల్లల ఆరోగ్యం పాడవుతుంది. పుట్టగొడుగుల్లా మార్కెట్‌లో వచ్చిన కల్తీ నూనెలతో విషతుల్యమైన రసాయనాలతో కూడిన చిరుతిళ్లు పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయి. ఎలాంటి గుర్తింపులేని కంపెనీలతో ప్రలోభాల కోసం వాటిని మార్కెట్‌లోకి తీసుకువచ్చి దర్జాగా అమ్మేస్తున్నారు. ప్రతి తినుబండారాల ప్యాకెట్‌పై నాలుగు నెలల కాలపరిమితి ఉంటుంది. కానీ నెలల తరబడి కాలపరిమితి అయిన ప్యాకెట్లను కూడా వ్యాపారస్తులు అమ్ముతూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అనేక మంది నిరక్షరాస్యులు ప్యాకెట్లపై ఉన్న కాల పరిమితి చూడకుండానే తినుబండారాల ప్యాకెట్లను పిల్లలకు కొనుగోలు చేసి ఇవ్వడం వల్ల వాటిని తిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. డివిజన్‌లో వందల సంఖ్యలో తినుబండారాల దుకాణాలు నడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అలవాటు పడుతున్న చిన్నారులు మార్కెట్‌లలో బ్రాండెడ్ కంపెనీలను మినహాయిస్తే పలు నాసిరకం కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అవి ఎక్కడ ఉంటాయో ఎలా తయారు చేస్తారో అనే పరిస్థితి తెలియకుండా ఉంది. తినుబండారాలకు రంగులు, చాట్ మసాల వేసి రుచిని జోడిస్తున్నారు. దీంతో పిల్లలు ఇష్టంగా తిరుంటున్నారు. పిల్లలు వాటిని ఒక్కసారి తిన్నారంటే మళ్లీ అవే కావాలని మారం చేస్తున్నారు. చిన్నారులు ఆకర్షితులు కావడానికి పలు కంపెనీలు ప్యాకెట్లలో పలు రకాల బొమ్మలు, విజిల్స్ పెట్టి అమ్ముతున్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



నూతన గ్రామపంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త :** మునుగోడు మండలపరిధిలోని ఊకొండి గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో రూ.16లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, సబ్బండ వర్గాల ప్రజలందరికీ సమానత్వం తీసుకొచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా, రావాలన్నా బెల్ట్ షాప్‌లు మూసివేయాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం నా బాధ్యత, బెల్ట్ షాపులు బంద్ చేయడం మీ బాధ్యత అన్నారు. ఎన్నికల సమయంలో ఎందరో మహిళ తల్లులు కోరిన మాట ప్రకారమే ఈ బెల్ట్ షాపుల మూసివేతకు నిర్ణయం తీసుకున్నానని అన్నారు. వెంటనే స్పందించి అక్కడికక్కడే గ్రామస్తులు మహిళలతో బెల్ట్‌షాపులు మూసివేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ పార్టీ వాళ్లకు సంక్షేమపథకాలు ఇస్తాం ఆ పార్టీ వాళ్లకైతే సంక్షేమ పథకాలు ఇవ్వం అనే విధానానికి స్వస్తి పలికారు. పార్టీలకతీతంగా ఏ పార్టీ వాళ్లకైనా సంక్షేమపథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను ఎవరు అడ్డుకోవద్దని ఈ విధానం అలవాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నడిపెల్లి యాదగిరి, ఎంపిటిసి పోలగోని విజయలక్ష్మి సైదులుగౌడ్, పంచాయితీ కార్యదర్శి జానకిరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారబోయిన రవిముదిరాజ్, మండల అధ్యక్షులు బీమనపల్లి సైదులు, అనంత లింగస్వామిగౌడ్, జగన్, యాదయ్య, మేడి యాదయ్య, మాదగోని రిషికేష్‌గౌడ్, బొమ్మగోని అనిల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:** గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు, బొంగోనిచెర్వు గ్రామంలో రూ. 15లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 5లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ కార్యాలయం నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బొంగోనిచెర్వు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం హామీనిచ్చిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని పథకాల అమలులో రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని వివరించారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గ జాబితాలో చేర్చేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ బి.లాజర్, ఆర్అండ్‌బి డీఈ నర్సింహ్మా, సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు అంతటి వెంకటేష్‌గౌడ్, బొంగోనిచెర్వు, వెలిమినేడు, తాళ్లవెల్లెంల గ్రామాల సర్పంచులు సామిడి మోహన్‌రెడ్డి, దేశబోయిన మల్లమ్మ పాపయ్య, జనగాం రవీందర్ గౌడ్, ఎంపిటిసి సభ్యుడు దేవరపల్లి సత్తిరెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్లు పిశాటి భీష్మారెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారగోని దుర్గయ్య, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు అంతటి నర్సింహగౌడ్, బట్టు అయిలేష్, ఆవుల యాదయ్య, గోలి గణేష్, గోపగోని నర్సింహ్మా, దుబ్బ కుమారస్వామి, రుద్రారపు శ్రీను, అంశల సత్యనారాయణ, ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలి : జిల్లా ఎస్పీ చందనాదీప్తి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా యస్.పి చందన దీప్తి అధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ హనుమంతరావు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకొని ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు విఠల్ రెడ్డి, శ్రీనివాసులు, ఏ.ఓ శ్రీనివాస్, ఆర్.ఐ లు సంతోష్, హరిబాబు, నరేష్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, మండల నాయకుడు పల్లె అంజనేయులు గురువారం సిఎం సలహాదారుడుగా ఇటీవల నియమితులైన మాజీ ఎమ్మెల్సీ వేం నరేందర్‌రెడ్డిని హైద్రాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తమ గ్రామానికి అల్లుడు నరేందర్‌రెడ్డి క్యాబినెట్ ర్యాంకుతో సిఎం సలహాదారుడుగా నియామకం కావటం హర్షనీయమని వారు పేర్కొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నడిగూడెం జనవరి 25 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో గురువారం స్వపరిపాలన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. వివిధ హోదాలలో విద్యార్థులు చక్కగా విధులను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సులోచన, కరస్పాండెంట్ మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీ స్కూల్ దరఖాస్తులకు ఆహ్వానం

చింతపల్లి (ప్రభాతవార్త):



దేవరకొండ మండల కేంద్రంలోని బాలుర మైనార్టీ స్కూల్‌లో ఐదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్స్, అదేవిధంగా 6,7,8 తరగతులలో కేవలం ముస్లిం విద్యార్థులకు అవకాశం కలదని, ఇట్టి అవకాశం ఫిబ్రవరి 6 వరకు మాత్రమే అవకాశం కలదని, విశాలమైన స్కూల్ ప్రాంగణం, పౌష్టిక ఆహారమైన మంచి భోజన వసతి, విద్య బోధనలు కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధనలు అందిస్తామని గురువారం చింతపల్లి మండల కేంద్రంలో దేవరకొండ మైనార్టీ స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు అవగాహన కలిగిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామావత్ నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి

...సిఐటియు

దేవరకొండ,25జనవరి,(ప్రభాతవార్త):



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నాగాటి నాగరాజు అధ్యక్షన జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లా డుతూ బిజెపి అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు అవుతున్నా కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు. మోస పూరిత వాగ్దానాలు, నినాదాలతో కాలం గడుపుతున్నారని,దేశ సహజ వనరులను కార్పోరేట్ల పరం చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె , భారత్ బంద్ జయప్రదం కోసం దశలవారిగా ర్యాలీలు జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహించి యజమానులకు ,ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు అందజేయాలని అన్నారు. సమ్మె ఉద్దేశంపై విస్తృత ప్రచారం కల్పించా లని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యం తీసుకు రావాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, రైతు సంఘం నాయకులు బిజిలి లింగయ్య, ఆశ యూనియన్ నాయకులు కాట్రవత్ శైలు, విమల, పుష్పలత, లలిత, స్వప్న, కోటమ్మ, రాధ, హమాలి సంఘం నాయకులు లక్ష్మయ్య, బోడియా, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు ఏరుకల నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు కె.జంగయ్య, శ్రీను, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఆట వస్తువులు విరాళం

చింతపల్లి (ప్రభాతవార్త):

చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు ఆట వస్తువులను ఎన్ఆర్ఐ ఆచంట పద్మారాణి కుటుంబారావు విరాళంగా అందజేశారు. బూర్గు రవి కుమార్(ప్రణవ గ్రూప్ చైర్మన్), నెల్వలపల్లి సర్పంచ్ గుండెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆట వస్తువులను బాధ్యత తీసుకొని పాఠశాలలో ఆట వస్తువులను ఏర్పాటు చేసి ప్రారంభించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పెద్దలు స్కూల్ యాజమాన్యం వారిని శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో కుర్మేడు ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, కుర్మేడు



సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఉప సర్పంచ్ పెంటమల్ల జంగయ్య, వార్డు మెంబర్లు, మాతఃజ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచులు కురుమేటి బజారు, గౌని జంగయ్య, స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ పొవుడాల లాలయ్య, స్కూల్ ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల కథల బండి పుస్తకానికి పురస్కారం

చిట్యాల రూరల్, జనవరి 25, (ప్రభాతవార్త):



ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థులు రాసిన కథలతో 2022లో వెలువరించిన బాలల కథల బండి పుస్తకం డాక్టర్ చింతోజు బ్రహ్మయ్య బాలమణి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఆ పుస్తక సంపాదకులు పెరుమాళ్ళ ఆనంద్, పొట్టబత్తిని రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆ పుస్తక సంపాదకులను గురువారం ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం పురస్కార పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పుస్తక సంపాదకులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పిల్లల్లో సృజనాత్మక, సాహిత్య ప్రక్రియలను పెంపొందించేందుకు కథలు రాయించి పుస్తకంగా వెలువరించామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణకుమారి, యాదయ్య, సూర్యప్రకాశ్, నర్సింహ్మా, నీరజ, బిఆర్ రాజు, మధుసూదన్, జయశ్రీ విద్యార్థులు భవ్య, శరణ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కాలం నష్టపోయిన సర్పంచ్‌లను ఆదుకోవాలి

– పోలే డేవిడ్

నిడమనూరు, జనవరి 25, (ప్రభాతవార్త):

కరోనా కాలంలో నష్టపోయిన సర్పంచ్‌లను ఆదుకోవాలని, సర్పంచ్‌ల కాలం పొడగించాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్ అన్నారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండేళ్ళ కరోనా కాలంలో మండలంలోని సర్పంచ్‌లు పూర్తిగా నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. 2018 జనవరి 31న ఎన్నికైన సర్పంచ్‌లు పదవి కాలం 2024 జనవరి 31తో ముగుస్తుందన్నారు. సర్ప ంచ్‌లుగా ఎన్నికైన పదవి కాలంలో ఏడాదికే మాయదారి కరోనా రాష్ట్రాన్ని అగామాగం చేసిందన్నారు. దీంతో పాటు కరోనా సమయంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్‌లు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. నేటి వరకు పదవి కాలంలో వివిధ రకాల పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లుకు సంబంధించిన



నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ముంగిజ్యోతి శివమారయ్యయాదవ్, అంకతి నర్మద వెంకటరమణ, నర్సింగ్ విజయ్‌కుమార్, కొండా శ్రీనివాసరెడ్డి, సంకూరి అందాలు, రాంబాబు, పిల్లి రమేష్, వంక బ్రహ్మన్న, స్వాతి అశోక్‌యాదవ్, నన్నెబోయిన మమత, రవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

డిండి, జనవరి 25 (ప్రభాతవార్త




జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక డిండి మండల కేంద్రములో హైస్కూల్ విద్యార్థులచే హైస్కూల్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని,కుల,మత ప్రాంతీయ భావాలకు అతీతంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు. తదనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ డానియేల్, సీనియర్ అసిస్టెంట్ ముస్తాఫా, ఆర్ఐ శ్యాంనాయక్, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, ఉపాధిహామీ, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

మండల తహశీల్దార్ దొంకెన స్వప్న

**కట్టంగూర్,జనవరి 25,ప్రభాతవార్త** ప్రజాస్వామ్యవ్యవస్థలో ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి, అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసేలా అవగాహన కలిగించాలని మండల తహశీల్దార్ దొంకెన స్వప్న సూచించారు. గురువారం మండల తహశీల్దార్ కార్యా లయంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం- 2024ను పురస్క రించుకొని నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్



పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ 18సంవత్సరాలు పూర్తయిన ప్రతిఒక్కరుఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.ఓటర్‌గా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఒక మంచి వ్యక్తిని తమ ప్రతినిధిగా ఎన్నుకునే హక్కుఓటర్‌కు మాత్రమే ఉన్నదని గుర్తు చేశారు. ముఖ్యంగా అర్హులైన యువత ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జూకూరు సుకన్య, ఎంఆర్ఐ సిరిగిరి కుమార్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

డాక్యుమెంట్ పోయినది

దేగోని సత్తయ్య తండ్రి: గోపయ్య, గ్రా॥ చిట్టగూడూరు, అడ్డగూడూరు మండలం యాదాద్రి భువనగిరి జిల్లా డాక్యుమెంట్ 5029 / 2016 నా యొక్క దాక్యు మెంట్ మోత్కూరులోని జిరాక్స్ సెంటర్‌లో పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ నెంబరుకు ఫోన్ చేయగలరు.

9985 4378 75

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు

**- ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :*
ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటుహక్కు అని ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్య క్రమానికి అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేడు (శుక్రవారం) గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకో వాలన్నారు. 2011సంవత్సరం, జనవరి 25వ తేదీన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన సందర్భంగా ప్రతీ సంవత్సరం ఈరోజున జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపు కుంటు న్నామన్నారు. భారతదేశంలో విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ప్రపంచం లోని అన్ని దేశాలకు భారతదేశం ఆదర్శ మన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాలకు



ఎన్నికలు ఏవిధంగా నిర్వహించాలో భారత ఎన్నికల కమిషన్ మార్గనిర్దేశం చేస్తుండడం గొప్ప విషయమన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో 85శాతం ఓటు నమోదైందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్ మాట్లా డుతూ భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశంలో 140కోట్ల మంది జనాభా ఉంటే అందులో 96కోట్ల మంది ఓటర్లు ఉన్నార న్నారు. ఓటుహక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటును అమ్ము కోకుండా మంచి నాయకత్వాన్ని ఎన్నుకో వాల న్నారు. ఓటరు దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఓటుహక్కుపై ప్రదర్శించిన నాటికలు ఎంతగానో స్ఫూర్తినివ్వగా, దేశభక్తి గీతాలపై వివిధ పాఠశాలల విద్యార్థులు వేసిన డ్యాన్స్‌లు అందరిని అలరించాయి. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు విద్యార్థులు, ట్రాన్స్ జెండర్లు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నృత్యప్రదర్శన, నాటికలు, పాటలు పాడిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అంద చేశారు. అంతకుముందుగా అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లు అంబేద్కర్ చౌరస్తా నుంచి జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మానవహారం నిర్వహించి కలెక్టరేట్ మీదుగా ఎస్ఎంఆర్ గార్డెన్ వరకు ఓటుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి.సుహాసిని, జడ్పీ



సీఈవో అనిల్‌కుమార్, ఆర్డీవో మురళీకృష్ణ, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, ఏవో రవీందర్, డీడబ్ల్యుఓ జె.జయంతి, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*
మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2024 సందర్భంగా వరంగల్ రీజియన్ డిపో మేనేజర్లతో కే.రఘునాథరావు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(కరీంనగర్ జోన్) జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజి వరంగల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ రాబోవు మేడారం జాతర 2024 నందు బస్సుల ఆపరేషన్ నిర్వాహణ, ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి సూచనలు చేశారు.



బస్సులు, సిబ్బంది నిర్వాహణ సమర్థవంతంగా ప్రణాళిక ప్రచారం చేయాలని, మేడారం జాతర ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత, పి.అర్పిత, జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బానుకిరణ్, డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు, డిప్యూటి రీజినల్ మేనేజర్ ఆర్. లావణ్య, ఎకౌంట్ ఆఫీసర్, అన్ని డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

# అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం

**-బీఆర్ఎస్ పార్టీ నాయకుని హవా**
**-మాజీ ఎమ్మెల్యే అండదండలే కారణమా?**
**-అధికారుల చూపు అటువైపు ఎందుకు పడదు?**

*హసన్‌పర్తి, ప్రభాతవార్త:*
గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఓ భవంతి అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందని కాలనీ వాసులు పలుమార్లు విన్నవించుకున్న అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకుండా కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహరించడంతో ఆ భవన నిర్మాన యజమాని యదేచ్ఛగా తన ఇష్టానుసారం పనులు చేసినట్లు తెలుస్తుంది. గత బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా వ్యవహరించడంతో అప్పటి వర్ధన్నపేట ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉన్నట్లు వినవస్తుంది. సదరు యజమానికి సుమారు 340 గజాల ప్లాటు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అట్టి స్థలంలో ఐదంతస్తుల భవనాన్ని నిర్మించి అనుమతులకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. సోదర యజమాని మాజీ ఎమ్మెల్యేలతో అధికారులను కట్టుదిట్టం చేసి భవనాన్ని నిర్మించినట్లు కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారుల సైతం అట్టి యజమానిని ఏమి చేయలేక చూసి చూడ నట్లుగా వ్యవహరించడంతో యజమాని పని సులువు తరమైందని తెలుస్తుంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం 600 గజాల పైన స్థలం ఉంటేనే ఐదు అంతస్తులకు అనుమతులు లభిస్తాయి. కానీ సదరు లీడర్‌కు 340 గజాలకే ఐదంతస్తుల అనుమతులు ఎలా ఇచ్చారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వం హాయంలో జరిగిన తప్పిదాలను నేడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చక్కదిద్దె చర్యలు చేపట్టడంతో వరంగల్ చౌరస్తాలోని ఓ బట్టల షాపు భవనం కూలిన విషయం తెలిసిందే. అదే క్రమంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఈ భవనాన్ని సైతం తొలగించి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షమేనని నిరూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సదరు యజమాని గతంలో కాలనీ వాసులను అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేసి, అడిగిన వారిని మాజీ ఎమ్మెల్యేతో కట్టడి చేసి భవనాన్ని పూర్తి చేయడం జరి గిందని వారు తెలిపారు. హనుమకొండ కరీంనగర్ జాతీయ రహదారి నుండి ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ అక్రమ కట్టడం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులకు మాత్రం కనిపించకపోవడం విడ్డూరాన్ని కలిగిస్తుంది. ఇప్పటికైనా అట్టి భవన అను మతులను పరిశీలించి, అక్రమంగా నిర్మించిన వాటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుందని కాలనీవాసులు హెచ్చరించారు.



# ట్రా ఫికర్

**-ఇరుకైనా రోడ్లు, ఇబ్బందుల్లో ప్రజలు**
**-వాహనచోదకులకు తప్పని తిప్పలు**
**-సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి**

*ప్రభాతవార్త-పరకాల:*



పట్టణంలోని ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండడంతో వాహనదారులతో పాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. పరకాల-హన్మకొండ ప్రధాన రహదారి అయిన బస్టాండ్ సెంటర్, పాత ఏటీఎం ప్రాంతం ఓ వైపు ఇరుకుగా ఉండడంతో పాటు దానికి తోడు ఇదే ప్రాంతంలో రద్దీ ఎక్కువగా ఉండడంతో వాహనచోదకులు,పట్టణ ప్రజల బాధలు వర్ణనాతీతం. ఇక్కడి ప్రధాన రోడ్లు ప్రమాదాలకు నెలువుగా మారుతున్నాయి. హుజురాబాద్ నుంచి వాహనాలు కూడా ఈ మార్గం నుంచే వెళ్లనుండడంతో ఈ ప్రాంతంలో రద్దీ ఎక్కువగా పెరుగుతోంది. నలువైపుల నుండి ఒక్కసారిగా వాహనాల రాకపోకలు సాగుతుండడంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు.

**సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి....**
ప్రధానంగా స్థానిక బస్టాండ్ చౌరస్తా, పాత ఏటీఎం సెంటర్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రమాదాల సంఖ్య సైతం పెరుగుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజలు అత్యధికంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి ఈ ఇరుకు రోడ్ల తిప్పలనుంచి తమను కాపాడి ఉపశమనం కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు

*పరకాల, జనవరి 25, ప్రభాతవార్త*



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల కార్యకర్తల సమావేశానికి పరకాల నియోజకవర్గ పరిధిలోని బూత్ కమిటీల కార్యకర్తలు బయలుదేరారు. శుక్రవారం మధ్యాహ్నం జరిగే ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి పాల్గొననున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సుల్లో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొయ్యడ శ్రీను, డిసిసి హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, రాయపర్తి ఎంపిటీసీ పర్నేం మల్లారెడ్డి, లక్ష్మీపురం ఎంపిటిసి పల్లెబోయిన శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, గాదె శంకరయ్య, ఇనగాల రమేష్, పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, నాగారం గ్రామ ఉపసర్పంచ్ కోసరి రాజు, లక్ష్మీపురం గ్రామ ఉపసర్పంచ్ ఆముదాలపల్లి క్రాంతి, ఆయా గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు తరలి వెళ్లారు.

## మానుకోటలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

*మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త*



75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్ ఆదేశానుసారం జిల్లా ఆర్.ఐ అడ్మిన్ అనిల్‌కుమార్ సూచనల మేరకు మున్సి పాల్టి పరిధిలోని రైల్వేస్టేషన్, బస్టాండ్, నెహ్రు సెటర్, ఎఫ్‌ఆర్‌వో సెంటర్ తదితర రద్దీ ప్రదేశాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా బాంబ్‌స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టారు. ప్రజలకు అనుమానాస్పదంగా వస్తువులు గాని, వ్యక్తులు గాని కనిపిస్తే బాంబ్‌స్క్వాడ్ బృందానికి సమాచారం అందించాలన్నారు. ఈ తనిఖీల్లో పిసి రామయ్య, నాగేష్, యాకయ్య, డాక్ హండ్లర్ మురళి పాల్గొన్నారు.

## వార్తా పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*నాగార్జునసాగర్, జనవరి 25, ప్రభాతవార్త:*



ప్రజలకు ప్రభుత్వానికి పత్రికకు వారధి అని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాస గృహంలో వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలికితీయడానికి పత్రికలు ముందుండాలని అన్నారు. ఈకార్యక్రమంలో వార్త నాగార్జునసాగర్ రిపోర్టర్ మల్లికార్జునరావు, మాజీ జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, వైన్స్ ప్రసాద్, నందికొండ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, ఆదాస్ విక్రమ్, కాంగ్రెస్ నాయకులు జంగయ్య, చిన్ని, సురేష్, వల్లభ రెడ్డి,పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో నూతన గ్రంథాలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించిన లైన్మెన్

*గుర్రంపోడ్, జనవరి 25, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలంలోని కొప్పోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి గురువారం కొప్పోల్ విద్యుత్ లైన్మెన్ తిరుగుడు రఘుమోహన్‌రెడ్డి తన సొంత ఖర్చులతో ఎలక్ట్రికల్ పోల్‌తో పాటు విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు దాతల సహకారంతో తమ గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని,నిరుద్యోగ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. తన వంతు సాయంగా ఉచితంగా సొంత ఖర్చులతో విద్యుత్ కనెక్షన్ అందించానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిల్ కలెక్టర్ కొత్త యాదయ్య, కొత్త మహేష్, వలకి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ మీటింగ్‌కి హాజరైన గుర్రంపోడ్ కాంగ్రెస్ నాయకులు

*గుర్రంపోడ్, జనవరి 25, ప్రభాతవార్త:*



ఎంపి ఎన్నికల్లో సత్తా చాటాలని నాయకులు దిశా నిర్దేశం హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఏజెంట్‌ల మీటింగ్‌కి గుర్రంపోడ్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ముఖ్య అతిధిగా పాల్గొని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లను గెలిచే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య, యువజన అధ్యక్షులు కమతం జగదీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, మాజీ అధ్యక్షులు శివర్ల శేఖర్, ఓబిసి సెల్ అధ్యక్షులు కొత్త నాగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోగుల లింగయ్య, యూత్ నాయకులు వినయ్‌రెడ్డి, షేక్ శర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జ్ఞాపకార్ధం కుర్చీలు బహుకరణ చేసిన వెదిరె బ్రదర్స్

### - ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో టాయిలెట్స్‌ల నిర్మాణానికి హామీ

*మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త*



మండలపరిధిలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వెదిరె బ్రదర్స్ తన తల్లి కీ.శే. వెదిరె పుల్లమ్మ జ్ఞాపకార్ధం రూ.70వేల ఖర్చుతో 175 కుర్చీలను గురువారం వెదిరెవిజయేందర్‌రెడ్డి, తహసిల్దార్ నరేందర్‌తో కలిసి మహిళ శిశు వికలాంగుల సంక్షేమసంఘం మునుగోడు ప్రాజెక్ట్ కార్యాలయానికి బహుకరణ చేశారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు కుర్చీల సమస్యను మాదృష్టికి తీసుకొచ్చారని మా అమ్మగారి జ్ఞాపకార్ధంగా కుర్చీలు అందజేస్తామని తెలియజేశామన్నారు. కొంపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సూర అనూష పైచదువుల నిమిత్తం లాప్‌టాప్‌ను అందజేశామన్నారు. అంగన్వాడి టీచర్స్ మాట్లాడుతూ కార్యాలయంలో టాయ్‌లెట్స్ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. వెంటనే విజయేందర్‌రెడ్డి స్పందించి టాయ్‌లెట్స్ కోసం మూడురూంలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి టీచర్లు విజయేందర్‌రెడ్డికి ఘన సన్మానం నిర్వహించి వెదిరె బ్రదర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కవిత, డిప్యూటి తహసిల్దార్ నరేష్, మండలపంచాయితీ అధికారి సుమలతరెడ్డి, ఏసిడిపివో వెంకటమ్మ,సూపర్‌వైజర్లు సరస్వతి,రంగమ్మ, అంగన్వాడి టీచర్లు విజయ, కళమ్మ, అన్నపూర్ణ, రేణుక, శోభ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

### - తహసిల్దార్ ఎం.నరేందర్

*మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త*



నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రులు శాసన మండలి స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలనిమండల తహసిల్దార్ ఎం.నరేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఓటు వినియోగించుకున్నప్పటికీ అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆ దిశగా రాజకీయ నాయకులు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణచివరితేది ఫిబ్రవరి6 కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24, అదేవిధంగా ఫిబ్రవరి 24నుంచి మార్చి 14వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29తోపాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తా మన్నారు. ఫిబ్రవరి 6వ తేదివరకు ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. 2023 నవంబర్ 1నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్ల నిండిన వారందరు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సోలార్ ప్లాంట్ వీక్షించిన నల్లగొండ డిఆర్‌డిఏ పిడి కాలిందిని



**కేతేపల్లి,జనవరి 25,ప్రభాతవార్త:** చెర్కుపల్లి గ్రామ పరిధిలో గార్లపాటి సుధీర్‌రెడ్డి ఇంటిపై సోలార్ ప్లాంట్ వీక్షించడానికి నల్లగొండ డిఆర్‌డిఏ పిడి కాలిందిని చెర్కుపల్లి గ్రామానికి రావడం జరిగింది. సోలార్ ప్లాంట్‌ను వీక్షించిన తర్వాత ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగంలో తక్కువ ఖర్చుతో కరెంటు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి గ్రామ సర్పంచ్ బొస్క ప్రసాద్ జిల్లా శ్రీనిధి, ఆర్ఎం శ్రీలేఖ, డిపిఎం అరుణ్‌కుమార్, రామలింగం, ఏపిఎం యాదమ్మ, సిసి మట్టి ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ ఎంవి లక్ష్మినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బేబునిస్సా బేగం, చెర్కుపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో....బేటి పడావో

*కేతేపల్లి,జనవరి 25,ప్రభాతవార్త:*

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భీమారం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ పరిధిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాలు, భృణ హత్యలు, లింగనిర్ధారణ పరీక్షలు చేయ్యటం చట్టరీత్య నేరం, ఆడ శిశువులుభృణ హత్యలకు పాల్పడుతున్నారని తెలియజేసినారు. పనిచేసేచోట మహిళలు, పిల్లలు ఎవ్వరైనా లైంగిక వేధింపుకులకు గురిచేస్తే దాన్ని నియంత్రించే హక్కును కల్పించింది. దీనినే ఫోక్స్ చట్టం అంటారు. నిర్భయ చట్టం కింద కేసు నమోదు అయితే శిక్ష చాలా కఠినంగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ బిక్షమయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి, హెల్త్ ఎఎన్ఎం హైమావతి , అంగన్వాడీ టీచర్స్ అరుణ, బేబి, కాంతమ్మ, ఆశలు పాల్గొన్నారు.



## గురుకుల కళాశాల విద్యార్థికి వ్యాసరచనలో ద్వితీయ స్థానం

*నాగార్జునసాగర్, జనవరి 25, ప్రభాతవార్త:*



సాగర్ బిసి కళాశాల విద్యార్థికి వ్యాసరచనలు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం నాగార్జునసాగర్ బిసి గురుకుల జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న ఎల్ వెంకట హరన్ సిఈసి ఇటీవల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ మాదకద్రవ్యాల నివారణ అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచనలో ద్వితీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థినిని అభినందించారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్ఐ రవి అన్నారు. గురువారం స్థానిక గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు చేపట్టిన రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. నియమాలు పాటించకపోతే ఎటువంటి ప్రమాదాలు ఎదురవుతాయో వాటి నుండి ఎలా కాపాడుకోవాలో పలు సూచనలను చేశారు. ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాహన సూచనలను తల్లిదండ్రులకు, చుట్టుప్రక్కల ఉన్న ప్రజలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తమ వంతు సాయం అందించాలని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోల గోవర్ధన్,గంగాపురం రాము,బాలగోని లింగయ్య, రంగినేని అనిత, మహ్మద్ ఫరీద్, వేలుపెల్లి చంద్రశేఖర్, ఉమారాజు, మధు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ కోర్టుకు పక్కా భవనాన్ని మంజూరు చేయాలి

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని కోర్టుకు పక్కా భవన నిర్మాణం చేపట్టాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్ అధ్యక్షతన గురువారం సమావేశమైన ప్రతినిధులు పలు అంశాలపై సమీక్షించి పలు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మాణించారు. ప్రధానంగా పక్కా భవనం, కోర్టు పరిధిలోకి చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, భూదాన్‌పోచంపల్లి మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా అడిషనల్ కోర్టు ఉండాలని తీర్మాణించారు. రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న చౌటుప్పల్‌కు అదనపు కోర్టు మంజూరు చేస్తూ అందుకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ బాడి జాయింట్ సెక్రటరీ జెల్లా రమేష్, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, స్పోర్ట్స్ సెక్రటరీ శశిధర్, లైబ్రరీ సెక్రటరీ జక్కర్తి శేఖర్, డైరెక్టర్ స్వాతి, సీనియర్ న్యాయవాదులు ఊడుగు



శ్రీనివాస్‌గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, రాపోలు వేణు, కొలను అయోధ్య, సత్యనారాయణ, బడుగు శ్రీకాంత్, రాగవేందర్, జంగయ్య, ఎండి.ఖయ్యూంపాషా తదితరులున్నారు.

## రాజ్యాంగాన్ని అవమానపర్చిన కేటిఆర్‌పై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచితంగా వ్యాఖ్యానించిన టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్‌పై రాజ్యాంగ బద్ధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత పిల్లలమర్రి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లతడుతూ రాజా ్యంగ బద ్ధంగా నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిందన్నారు. రాజకీయంగా ఓర్వలేక, రాజ్యాంగపై గౌరవంలేని వ్యక్తిగా కేటిఆర్ అనుచితంగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజాతీర్పును గౌరవించలేని వ్యక్తిగా రానున్న ఎన్నికల్లో కేటిఆర్‌కు మరింత ప్రజలు బుద్ధి పెబుతారన్నారు. తొమ్మిదున్నరేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్రంను అప్పుల ఊబిలోకి నెట్టి మతి భ్రమించినట్లుగా మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామకూర రాజయ్య, గోశిక రవి, తడక అమర్, నవీన్, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## డి.నాగారంలో దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని డి.నాగారం సర్పంచు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా మందు లను, దివీస్ యాజమాన ్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులు, పాద రక్షలను అందజేశారు. దివీస్ అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసు కోవాలన్నారు. అదే విధంగా దండుమల్కాపురంలోని వెబర్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమల్లో వైద్యాధికారి జయంత్





కుమార్, వెబర్ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పద్మ, రేణుక, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## టిఎస్‌పిఎస్సీ బోర్డు మెంబర్‌గా నర్రి యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 25 ప్రభాతవార్త



ఎతెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రకటించిన టిఎస్‌పిఎస్సీ బోర్డులో బోర్డు సభ్యునిగా సంస్థాన్ నారాయణపురం మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన జెఎన్‌టియు రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న నర్రి యాదయ్య నియమితు లయ్యారు. ఆయన నియామకం పట్ల గ్రామ, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాక్షాంకలు తెలిపారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో నమో నవమత దాత సమ్మేళనం

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిజెవైఎం ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన నమో నవమత దాత సమ్మేళనం సందర్భంగా స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో బిజెవైఎం ఆద్వర్యంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పివి.శా ్యమ్‌సుందర్‌రావు, రామనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, తరుణ్‌రెడ్డిలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చింతకింది కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆలూరి శ్యామ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, జక్కలి రాజు, మునగాల రాజేందర్‌రెడ్డి, వంశీ, శివ, కిరణ్, వెంకటేశం, పోలోజు వినయ్, మలిగె రవి తదితరులున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాలు, అభివృద్ధి పనుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గురువారం విన్నవించారు. పట్టణంలో మంచినీటి సమస్య, వీధి కుక్కల, సమస్య, కోతుల సమస్య, పందుల బెడద నిర్మూలన చేయాలన్నారు. ఈ విషయాలపై మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు వనజ అనిల్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, అంతటి విజయలక్ష్మీ బాలరాజుగౌడ్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్ తదితరులున్నారు.

## నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరశిస్తూ నేడు మండలకేంద్రంలో జరిపే ర్యాలీ,నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు విజ్ఞప్తి చేశారు. ఈవ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిపే ట్రాక్టర్, సైకిల్ మోటార్‌ల ర్యాలీలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త, జనవరి 25:





జాతీయ ఓటరు దినోత్సవాన్ని హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ వంటెపాక యాదయ్య మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, ఓటు అనేది ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని, ఓటరు ఎటువంటి ప్రలోబాలకు లోనుకాకుండా నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవడం ద్వారా ప్రజలకు సుస్థిర , సమర్ధవంతమైన పాలన అందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్‌ను నిర్ణయించే రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అఫీసర్ సీహెచ్ రాజు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించిన ఉపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి సస్పెండ్

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంచార్జీ ఎంఇఓ వి.శ్రీధర్ హెచ్చ రించారు. లక్కారం ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై ఉన్నతాదికారులు దండుమల్కాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎస్‌జిటి ఉపాద్యాయునిగా ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి పంపించారు. పాఠశాలకు సరిగ్గా హాజరు కాకపోవడం, విద్యాబోధనలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నాడని వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు చేపట్టిన విచాకణ కమిటీ నివేధికల ఆదారంగా గురూవరం సదరు ఉపాధ్యా యుడు నిరంజన్‌రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఇఓ శ్రీధర్ తెలిపారు. అదే విధంగా డిప్యూటేషన్‌పై వచ్చిన ఉపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డితో సేవలు వినియోగించుకోవడంలో, పాఠశాలకు సరిగ్గా రాకపోవడం తదితర విషయాలను గోప్యంగా ఉంచి ఉన్నతాధికారులకు తెలియపర్చనందుకు గాను మలా ర్కపురం ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాస్‌కు చార్జిమెమోను జారీ చేసినట్లు ఎంఇఓ శ్రీధన్ తెలిపారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 25 ప్రభాతవార్త



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో కస్తూరిబా గాంధీ పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం ఎమ్మెల్యే సూచన మేరకు కస్తూరిబా గాంధీ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిధిలావస్థకు చెరుకున్నటువంటా భవనాలు ఆయన పరి శీలించారు. స్లాబ్ మరమ్మత్తులను చేయించడం జరుగుతుందని, తాగునీటి సమస్యను పరిష్కరించేంతుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజి, రంగులు వేయడం తదితర సమస్యలను సత్వరం పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ రామచందర్‌రావు, స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజు, నాయకులు తోర్పునూరి రవిగౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ భవాని తదితరులున్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం



**చిట్యాల, జనవరి 25, ప్రభాతవార్త:** ఓటర్ల దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ బూత్ వద్ద ప్రతిజ్ఞ కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ దశరథ, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటును నమ్ముకోండి ఓటును అమ్ముకోవద్దు:

ప్రిన్స్‌పాల్ రాహత్‌ఖానం

*రామన్నపేట, జనవరి25 ప్రభాతవార్త*



ఓటర్లు ఓటు హక్కును నమ్ముకోవాలి కాని అమ్ముకోకుడదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ రాహత్ ఖానం పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటును అమ్ముకున్నట్లైతే మన సమస్యలను పరిష్కరించుకోలేమని, నిలదీసి ప్రజాప్రతినిధులతో అడగలేమని వివరించారు. మంచి పరిపాలన కావాలంటే ఓటర్లు మంచి నడవడిక కలిగిన నాయకులను ఎన్నుకోవాలని అందుకే ఓటు హక్కును నమ్ముకోవాలని సూచించారు. ఓటు హక్కు ద్వారా రాజులు కావాలి కానీ ఓటును అమ్ముకొని బానిసలుగా జీవించొద్దన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ మాటలను ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రమాదేవి, అనిత, శ్రీనివాస్‌రెడ్డి, మధు, బాలనర్సింహ, శ్రీదేవి, సరిత, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*డిండి,జనవరి 25,ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణను డిండి మండల కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయం వద్ద డిండి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మునగపాటి శ్రీను, గుర్రం రాములు,పున్న లింగమయ్య, కర్నాటి శ్రీను, గుర్రం సురేష్ నేత,పున్న దినేష్, కర్నాటి మార్కండేయ, చిలుకూరి భిక్షపతి,పులిజాల రమేష్, కర్నాటి కేశవులు, పులిజాల శేఖర్,సిరాందాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానములకన్నా అన్నదానము మిన్న

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



అన్ని దానములకన్నా అన్నదానము మిన్న , అది కూడా దేవాలయానికి వచ్చే భక్తులకు భక్తితో అందించే అన్నప్రసాదము మరింత పుణ్యప్రదమని శిలిగిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.మండలంలోని శాపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీ కమలాత్రి స్నేహ బృందం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.కమిటి సభ్యులు కుందురు నర్సిరెడ్డి, పిల్లి జాని, కన్నెబోయిన స్వామి, కురాకుల కృష్ణ, ఉడుతల చిన్న వెంకన్న గౌడ్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.వారి కృషికి ఆలయ అర్చకులు కారంపూడి లక్ష్మీ నరసింహాచార్యులు వారికి స్వామి వారి ఆశీర్వచనాలను అందజేసి అభినందించారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధి లక్ష్యంగా మోడీ ప్రభుత్వం

## - పి.వి.శ్యాంసుందర్

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*

సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు అందేలా భారత ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో అనేక పథకాలను ప్రవేశపెట్టిందని భువనగిరి పార్లమెంటు ఇంచార్జి పి.వి.శ్యాంసుందర్ రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల గురించి లబ్ది పొందే ప్రభుత్వ పథకాలు ఉజ్వల గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్,విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ నిధి, ముద్ర లోన్స్ వంటి మరెన్నో పథకాలను ప్రజలకు వివరించి వీటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ముఖ్యంగా 18 రకాల చేతి వృత్తిదారులకు లబ్ది చేకూర్చే విధంగా ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేలా పి ఆర్ ఫౌండేషన్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఎటువంటి సమాచారం కావాలన్నా అందిస్తామని అన్నారు.అనంతరం



ఫౌండేషన్ వారి నుండి అందించిన వాటర్ క్యాన్లను గ్రామస్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగిలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతం శెట్టి రవీందర్, మండల అధ్యక్షుడు కొవివి శంకర్, మాజి ఓబిసి జిల్లా కార్యదర్శి పంజాల నాగరాజు, బూత్ అధ్యక్షుడు పనస ఉపేందర్, మాజి మండల అధ్యక్షుడు పంచల గాలయ్య, మండ లనాయకులు పంజాల సైదులు, గంజి జాని, పంజాల భరత్, రావుల తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి - తుమ్మల

గ్రామీణ భారత్ బంద్‌కు సిపి(ఐ)ఎం పిలుపు

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



ఫిబ్రవరి 16న సిపి(ఐ)ఎం ఆధ్వర్యంలో జాయింట్ ప్లాట్‌ఫార్మ్ ఆఫ్ ట్రేడ్ యునియన్, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యునియన్, ఎస్‌కెఎం సారధ్యంలో దేశవ్యాప్తంగా చేపట్టనున్న "గ్రామీణ బంద్" చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తుందని, మతతత్వ విధానాలకు పెద్ద పీస్తుందని, వారి విధానాలను ఎండగట్టడానికి వారిని గద్దె దింపడానికి అన్ని రాజకీయ పక్షాలు ఈ సమ్మెలో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.నిర్మాణాత్మక పాలన సాగించేందుకు బలమైన ప్రజల పక్షంగా నిలుస్తూ సలహాలు సూచనలను చేస్తూనే రైతాంగ కార్మిక వ్యతిరేక శక్తులకు విరుద్ధంగా నిరంతరం పోరాటం చేస్తామని ఆయన అన్నారు.సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు, చింతపల్లి బయ్యన్న, నన్నేసాహెబ్, వెంకట్రామిరెడ్డి, యాద గిరి రెడ్డి, బ్రహ్మచారి, దండు రవి, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వారి కళ్యాణోత్సవం

నరసింహ్మస్వామి అనుగ్రహం ప్రతీ ఒక్కరూ పొందాలి - వేముల

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ్మ స్వామి అనుగ్రహంతో సుభిక్షంగా ఉండాలని అందరికీ ఆయన అనుగ్రహం కలగాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.మండలంలోని శాపల్లి గ్రామంలో నెలవై ఉన్న శ్రీశ్రీ కమలాత్రి లక్ష్మీ నరసింహ్మ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన స్వామి వారి దివ్య కళ్యాణోత్సవానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకునే నారసింహుని కళ్యాణోత్సవంతో అందరికీ సుఖసవతోషాలు కలగాలని ఆశించారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఉగ్రుడైన నారసింహుడే అత్యంత శాంతమూర్తిగా అందరి బాధలు తొలగిస్తాడని అన్నారు. అంతకు ముందు ఆయనకు ఆలయ అర్చకులు ఆయనకు పర్యాద



పూర్వకంగా వేదమంత్రాలతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాలను, వేదాశ్వీచనాలను అందజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్, నాయకులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్,రాధారపు భిక్షపతి విజయలక్ష్మి, సట్టు సత్తయ్య, అచ్చాలు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*



గురువారం కూరెళ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కస్తూరి బుచ్చి రాములు అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ అండ్ బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు సుధాగాని మల్లేశం, గ్రామ బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్, నాయకులు మోతె నందారెడి, మారుపక మల్లేష్, నార్కట్ పల్లి పాపయ్య, కంబాలపల్లి రాములు, కస్తూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట గ్రామంలో మరణించిన ఆడెపు సత్యం కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, నరహరి, ఉదయ్, వెంకటేష్, రమేష్, ప్రవీణ్, వెంకటేష, నాని, రమేష్ గౌడ్, రాజు, ఉపేందర్, గణేష్, కృష్ణ, చింటూ, నవీన్, వెంకటేష్, భద్రయ్య, ప్రశాంత్, చిన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎనీమియా ముక్త్భారత్‌తో రక్తహీనతకు చెక్

–డాక్టర్ శ్రీదేవి

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>

యుక్త వయస్సులోని బాలబాలికలలో రక్తహీనతను నివారించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఎనీమియా ముక్త్భారత్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చింతపల్లి ప్రాథమిక వైద్యాధికారిణి శ్రీదేవి ఎనీమియా ముక్త్భారత్ కార్యక్రమాన్ని నిర్వహించి, బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి బాలికలకు రక్తహీనత రాకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలు, నివారణ, పౌష్టిక ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 8వ తరగతి నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు చదువుతున్న బాల బాలికలకు రక్త, ఇతర వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రక్తహీనతతో విద్యార్థులు అనేక రుగ్మతలకు గురవుతున్నారు. దీంతో చదువుపై దృష్టి సారించడం లేదు. తరచూ అనారోగ్యం బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కౌమరదశలో ఉండే బాలబాలికలు భవిష్యత్తులో అనేక రోగాల బారిన పడుతున్నారు. రక్తహీనతకు చెక్ పెట్టేందుకు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎనిమియా



ముక్త్ భారత్, కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా పాఠశాలలు, కళాశాల్లో బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు రక్త పరీక్షలు చేసుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహాలకు గురికాకుండా పరీక్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్‌కే టీం, ఏఎన్ఎం ఫార్మసిస్ట్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# బిజెపి మత రాజకీయాలను తిప్పికొట్టాలి

...నెల్లికంటి సత్యం

<u>చండూరు,25జనవరి,ప్రభాతవార్త:</u>



దేశంలో బిజెపి మత రాజకీయాలను ప్రోత్సహిస్తోందని, వాటిని తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం చండూరు పట్టణం లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజక వర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసం గించారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల కొమ్ముకాస్తూ రైతాంగ ,కార్మిక రంగాలను దెబ్బ తీసేవిదంగా పని చేస్తుందని ఆరోపించారు. దేశ సంపదను ఆదాని అంబానీలకు టాటా బిర్లాలకు ధారాదత్తం చేస్తుందని , దేశంలో రోజురోజుకు పేదరికం,నిరుద్యోగం పెరిగి పోతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. ఎన్నికలముందు బిజెపి ఇచ్చిన హామీలను అమలు పరచడంలో విఫలం అయ్యిందని అన్నారు.రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామి నెరవేర్చక పోవడంతో యువత పెడదారిన పడుతుందన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ఎల్‌బిసి , డిండి ఎత్తిపోతల బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలును ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశానికి నలపరాజు రామలింగయ్య అధ్యక్షతవహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, బచ్చనగోని గాలయ్య, టి.వెంకటేశ్వర్లు, జి.రామ చంద్రం, మండల కార్యదర్శులు నలపరాజు సతీష్, చాపల భిక్షంరెడ్డి, రమేష్, శేఖర్‌రెడ్డి, బురద సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ జిల్లా స్థాయి విస్తృత సమావేశం

–గోడ పత్రిక ఆవిష్కరణ

<u>చింతపల్లి ప్రభాతవార్త:</u>

జనవరి 28న శాలిగౌరారంలో జరుగు జిల్లా స్థాయి విస్తృత సమావేశాల గోడ పత్రిక జంగయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడియ గౌరారం, స్వర్ణ కుమారి, ప్రధానోపాధ్యాయురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్మేడ్, దేవదానం ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురంపల్లి గురువారం గోడ పత్రికను ఆవిష్కరించి, మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల గూర్చి చర్చించటం జరిగింది. ఆగిపోయిన ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టి పాఠశాలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించాలని ఈ



సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నేరేడు గొమ్ము ఏడుకొండలు, మండల ఉపాధ్యక్షులు దొడ్డి నరసింహ, కోశాధికారి స్వామి, మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ ముసుగు ఆనంద్ బాబు, శ్రీనివాసులు, సదాలక్ష్మి, శోభ వాణి, భీష్మాచారి, అతియా తబసుం, సునీత, శోభారాణి, యాదమ్మ, తస్లిం తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

<u>చండూరు,25జనవరి,ప్రభాతవార్త:</u>

చండూరు మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జరిగింది.చండూరు మండల శాఖ అధ్యక్షులు ఎం.వెంటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి.యాదయ్య, గౌరవాధ్యక్షులు డి.మధు మోహన్, రాష్ట్ర నాయకులు బొడ్డు శీనయ్య ,కోట సరిత, చండూరు ప్రాధమిక సభ్యులు, జెడ్‌పి హెచ్ఎస్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పిఆర్‌టియు తెలం గాణ క్యాలెండర్‌ను ఆర్‌డివో దామోదర్‌రావు, తహసీల్దార్ రవీందం రెడ్డి, సిఐ వెంకటేష్, ,ఎస్ఐ సురేష్, ఎఫ్ఎల్ నోడల్ అధికారి ఎడ్ల భిక్షంలు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ నాయకులు కొప్పుల యాదయ్య, సలికంటి సైదులు, లియాకత్ అలీ, కె.వెంకటరమణ, కె.శరత్‌బాబు, శ్యామ్ కుమార్,పిఆర్‌టియు ఉపాద్యాయులు, ఐఈఆర్‌పి, సిఆర్‌పిలు ,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాతో సత్కరించిన వర్కింగ్ ప్రసిడెంట్ మంజుల రాందాస్

**నాగార్జునసాగర్, జనవరి 25, ప్రభాతవార్త:** జనవరి 25 ఈపిఎస్95 పెన్షనర్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మంజుల రాందాస్ ఎమ్మెల్యే నివాసంలో జైవీర్‌రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఈపిఎస్ 95 పెన్షనర్లు వర్కింగ్ ప్రసిడెంట్ రామదాస్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం ఈపిఎస్ 95 పెన్షనర్ల సమస్యలను ప్రసిడెంట్ రామదాస్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈకార్యక్రమంలో ఈపిఎస్ ఫించన్ల కమిటి సభ్యులు బాలకృష్ణ,రఘునాథరెడ్డి, కాంతరెడ్డి, కృష్ణకుమారి, శ్రీనివాస్, మహేష్,బాబు, స్వామి, పెంచలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజసేవలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులు

<u>మునుగోడు జనవరి 25 ప్రభాతవార్త</u>



మునుగోడు మండలం కొంపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా నిర్మించిన మూడు అదనపు తరగతి గదుల భవనాన్ని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. అలాగే మరో మూడు తరగతి గదులకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దంపతులను గ్రామస్థులు, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన సా ్వగతం పలికారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు

<u>నడిగూడెం జనవరి 25 ప్రభాతవార్త</u>



మండలంలోని సిరిపురం గ్రామంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళ ఓటర్లు అధిక సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఓటుహక్కు ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సతీష్‌కుమార్,నిర్మల, శ్రీలక్ష్మి ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం

<u>నడిగూడెం జనవరి 25 ప్రభాతవార్త</u>



మండలంలోని సిరిపురం గ్రామంలో లేబర్ కార్డు కలిగిన భవన నిర్మాణరంగ కార్మికులకు గురువారం సిఎస్‌టి హెల్త్‌కేర్ ఆధ్వర యంలో ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు. శిబిరాలను సద్వినియోగం చేసకోవాలని కోరారు. కార్మికులకు 58 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేశారు. మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో హెల్త్ టీం సభ్యులు రాకేష్, జహీర్, భరత్, పంచాయితీ కార్యదర్శి సతీష్‌కుమార్, ట్రైనింగ్ కోఆర్డినేటర్స్ బుచ్చిరాములు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ర్యాలీ

<u>నడిగూడెం జనవరి 25 ప్రభాతవార్త</u>



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఎన్ఎస్ఎస్ యూని ట్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, లెక్చరర్స్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రజాయుధం వంటిది, ఓటుహక్కుపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ సోమయ్య, లెక్చరర్ పిచ్చిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారులు శ్రీధర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ, ప్రతిజ్ఞ

*మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ విధిగా ఓటును నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో వినియోగించుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), అర్డీఓ చెన్నయ్యలు కోరారు. గురువారం పట్టణంలో జాతీయ ఓటర్స్ దినోత్సవ సందర్భంగా కెఎన్ఎం డిగ్రీకళాశాల విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు, అధ్యాపక బృందం అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కరపత్రాలను పంచుతూ ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మేము ఓటును పొందుతాం, ఖచ్చితంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఓటుపై అవగాహన కోసం మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్అర్ మాట్లాడుతూ ప్రజల చేతిలో పాశుపతాస్త్రం ఓటు అని, దానిని సక్రమంగా వినియోగించుకుంటే మంచి నాయకుడిని ఎన్నుకొని, ప్రజాప్రభుత్వంతో సమాజానికి పూలబాట వేయాలని అన్నారు. అర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా




నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను కెఎన్ఎం ప్రిన్సిపల్ బిక్షమయ్య చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి, తహశీల్దార్ హరిబాబు, డిఎల్‌పిఓ ప్రతాప్‌నాయక్, ఎంఇఓ బాలాజీనాయక్, ఐక్యుఎసి కో-అర్డినేటర్ ఇ.రామిరెడ్డి, టి.వెంకటరమణ, రాచమల్ల శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అఫీసర్ నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, ఎస్.సునంద, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్యాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులను సంరక్షించుకుందాం, ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త*

రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు అదాయాన్ని సమకూర్చే పెంపుడు జంతువులు సంరక్షించుకుందామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక పశువైద్యశాలలో నిర్వహించిన ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డితో కలిసి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెంపుడు జంతువులు, వీధికుక్కలను రోగాల బారినపడకుండా ముందస్తుగా యాంటీరేబిస్ టీకాలు వేయించుకోవాలన్నారు. అకస్మికంగా కుక్కలు మనపై దాడి చేసినప్పుడు రేబిస్ వైరస్ ప్రబలకుండా ఈ వ్యాధి నిరోదక టీకాల వినియోగం దోహదపడుతుందన్నారు. ఈనెలాఖవరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పశుసంర్ధకశాఖ విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఉచిత రేబిస్ వ్యాధి నిరోదక టీకాలు 78 కుక్కలకు చేసినట్లు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి తిప్పన విజయసింహారెడ్డి, పశుసంవర్ధకశాఖ



సహాయ సంచాలకులు జూలకంటి వెంకట్‌రెడ్డి, డాక్టర్ అనుదీప్, డాక్టర్ సందీప్‌కుమార్, సిబ్బంది విఎల్‌ఓ శ్రీనివాసులు, జెవిఓ వెంకటేశ్వర్లు, జానీపాషా, విఎ శ్రీకాంత్, నాగరాజు, సుభానా, నారాయణ, శ్యామ్, మహబూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ యువకుడు మృతి

*మిర్యాలగూడ క్రైం, జనవరి 25 ప్రభాతవార్త*

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ మండలం అలగడప టోల్గేట్ వద్ద కోదాడ-జడ్చర్ల రహదారిపై చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నన్నేపంగు మహేష్(22) తండ్రి చనిపోవడంతో గత 20 ఏళ్లుగా మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌లో తల్లితో కలిసి ఉంటున్నాడు. కూలి పనులు చేసుకునే మహేష్ బుధవారం రాత్రి తండ్రి గ్రామమైన నేరేడుచర్ల మండలం నర్సయ్యగూడెంకు వెళ్తుండగా అలగడప టోల్గేట్ సమీపంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అటుగా వెళ్తున్న ప్రయాణికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున చనిపోయాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన ర్యాలీ

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల భూధాన్‌పోచంపల్లిలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణలో ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ కోట విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ .. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. తదనంతరం ఓటరు అవగాహనపై ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో ఉల్లాసం: ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త*



క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం పొందవచ్చునని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం పట్టణంలోని క్లియోస్పోర్ట్స్ స్టేడియంలో మొబైల్‌షాప్స్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వ్యాపార నిర్వహణలో నిత్యం వత్తిడితో కూడిన జీవనం సాగించే వ్యాపారుల క్రికెట్ పోటీలు క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, గోదాల జానకీరాంరెడ్డి, సెల్‌జోన్ పాండు, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

*పెన్‌పహాడ్,25జనవరి,ప్రభాతవార్త:*

జరుగనున్న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవంబర్ 1, 2020 కంటే ముందు గ్రాడ్యుయేషన్ చేసిన అర్హులైన పట్టభద్రులు ఫారం 18 ద్వారా అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తుకు డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్లు , ఆధార్ కార్డు, ఓటర్ కార్డు జీరాక్సులు, ఫోన్ నెంబర్‌తో ధరఖాస్తుకు జత చేసి ఫిబ్రవరి 6వ తేదీ లోగా తహసీల్దార్ కార్యాలయంలో అంద జేయాలని, లేని ఎడల అన్ లైన్‌లో కూడా ధరఖాస్తు చేస ుకోవచ్చని తెలిపారు. ఈ అవ కాశ ాన్ని పట్టభద్రులు సది ్వనియోగం చేసుకోవాలని కోరారు.






# ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పీఠికను గుర్తుంచుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 25 ప్రభాతవార్త*



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మీనా ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగంపై విద్యార్థినిలకు ఉపన్యాసక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మనుగడ సాధించాలన్న ఎవరి హక్కులు, విధులు వారు నెరవేర్చాలన్న రాజ్యాంగ పీఠిక ప్రతి ఒక్కరూ చదివి గుర్తించుకోవాలని, అప్పుడే ప్రజాస్వామ్యం కలుగుతుందన్నారు. అనంతరం భారత బచావో నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఉదయ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగ పీఠికను క్షుణంగా అర్ధం చేసుకున్నట్లయితే ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కందుకూరి సుదర్శన్, మీనా కళాశాల ఇంచార్జి వాణి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# బిసిలు అర్ధికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలి

*మిర్యాలగూడ, జనవరి 25 ప్రభాతవార్త*



బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యాయాదవ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర బిసి సంఘం సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేతులమీదుగా క్యాలెండర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2024 సంవత్సరంలో బిసిలు అర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం జీడయ్యాయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లేపల్లి అంజి, పోలగాని వెంకటేష్‌గౌడ్, రాజ్‌కుమార్, గాజుల శ్రీనివాస్, అయితగోని జనార్ధన్‌గౌడ్, అవుల రామన్న, వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, నాగయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకం

## ఆర్డీవో హనుమ నాయక్

మంథని - ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైనదని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆర్డీవో ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులతో ఓటుహక్కుపైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుండి గాంధీచౌక్ వరకు ర్యాలీని నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తా లో విద్యార్థులచే మానవ హారం నిర్వహించి వారిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్‌తో తొలిసారి ఓటువేసి యువతను ఆర్డీవో సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం ఉందన్నారు. తొలుత 21 సంవత్సరాలకు ఓటు హక్కు ఉండేదని ప్రస్తుతం 18సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గంలో 82శాతం ఓటింగ్ జరిగిందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 100శాతం ఓటింగ్ జరుగాలన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటుహక్కు ద్వార ప్రజాస్వామ్య ప్రభుత్వం నిర్మాణం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజయ్య, ఏవో తూము రవిందర్, ఎలక్షన్ డిటి ఠాకూర్‌సంతోష్ సింగ్, డిటి ఎస్.గిరి ఆర్‌ఐలు రాజిరెడ్డి, త్రివేణితో పాటు పోలీస్ అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

## - తహశీల్దార్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో గురువారం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయువు పట్టు అని, మన దేశంలో స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్రపతి ఎన్నికల వరకు ఓటర్ ఎవరైనా ఓటే కీలకం అని, అయితే ఏ స్థాయి ఎన్నికలైనా నేడు అత్యధికులు ప్రలోభాలకు లొంగిపోయి ఓటు వేయకపోవడం, అసలు ఓటు హక్కు వినియోగించుకోకపోవడం కనిపిస్తుందని, నిజాయితీగా రాష్ట్ర, దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మంచి, చెడు ఆలోచించి, ఓటు వేసే వారి సంఖ్య నానాటికి తగ్గిపోతుందని అన్నారు. దీని వల్ల నిజాయితీ పరులు నిజంగా ప్రజా సేవ చేద్దామనుకునే వారు రాజకీయాల్లోకి రావడం లేదని, ఎన్నికల రోజున ఓటరు సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినా... నగరాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలా మంది చదువుకున్న వారు, మేధావులు,



ముందుకు రావడం లేదని, అందుకు హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలే నిదర్శనమని, కారణం ఏదైనా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం ప్రజాస్వామ్యం హననమే కాదు బాధ్యతా రాహిత్యం కూడా అని, వీరి వల్ల గెలుపు, ఓటములు తారుమారయ్యాయని, ఇప్పటికే మద్యం, డబ్బు గెలుపు ఓటమిలోకీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కాబట్టి ఓటరు అభ్యర్థుల గుణ గనాలను, చరిత్రను పరిగణలోకి తీసుకొని ఓటు వేయాలని, రాష్ట్ర, దేశ భవిష్యత్ గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు. సక్రమంగా ఓటు వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలోసింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక పెంటయ్య, పులి సత్యం, బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీనివాస్, కనకరాజు, ఎంపిఓ ప్రదీప్, ఆర్ఐ రవి, శ్రీనివాస్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## - ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జీవో నెంబర్ 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఎబివిపి పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దు జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపైన, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పైన పోలీసులు క్రూరంగా వ్యవహరిస్తూ జుట్టు పట్టుకోని బైక్‌పైన లాగుతూ వెళ్లడం రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమని, వెంటనే దీనికి కారణమైన కానిస్టేబుల్స్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలని, లేని



పక్షంలో ఎబివిపి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొందించి, యూనివర్సిటీలో గుంట భూమి కూడా వదలమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎబివిపి తరుపున హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అజయ్, అరవింద్, రాకేష్, వంశీ, సాయి తేజ, శ్రీదత్త, ఆదిత్య, విష్ణు, గణేష్, శివ, సూర్య, మారుతి, అభిషేక్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో గురువారం అధికారులు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ తీసి, తహసీల్దార్ కార్యాలయ అవరణలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.ఏ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేందర్, ఆర్ఐ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది, బిఎల్‌వోలు, ఓటర్లు తదితరులు ఉన్నారు.

# గుంజపడుగు పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గుంజపడుగు జడ్పీహైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు అనీమియా ముక్త తెలంగాణ కార్యక్రమంలో భాగంగా గురువారం రక్తపరీక్షలు నిర్వహించారు. 9,10వ తరగతులకు చెందిన విద్యార్థులకు నిర్వహించిన ఈ రక్తపరీక్షల్లో 8మంది విద్యార్థులు రక్తహీనతతో ఉన్నారని వారికి రక్తం పెంపొందేవిధంగా ఐరన్ మాత్రలతో పాటు ఆరోగ్య సూత్రాలు, సలహాలు ఇవ్వటం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎవో దాసరి లక్ష్మి, ఫార్మసిస్టు రఘునాయక్ ఎఎన్ఎం సరోజ, లీలా తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




మండలంలోని తుర్కల మద్దికుంట జడ్పి ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే కంటి పరీక్షలు నిర్వహించారని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తా గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 25 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికి 02 దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని అన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేసుకొని చూపు తగ్గకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయప్రద సంజీవ రెడ్డి, వార్డు సభ్యులు తాజుద్దీన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ టికెట్ స్థానిక మాదిగలకే ఇవ్వాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.


కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ స్థానికులకు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహకు మామిడిపల్లి బాపయ్య విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని తాజ్ దక్కన్ హోటల్‌లో మాదిగ చమార్స్ మేధావుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో గెలుపొందిన మాదిగ ఎమ్మెల్యేకు ఘన సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మామిడిపల్లి బాపన్న మాట్లాడుతూ ఎస్సీ రిజర్వుడ్ స్థానం అయిన పెద్దపల్లి ఎంపీ టికెట్‌ను స్థానికంగా ఉండే కాంగ్రెస్ పార్టీలో కష్టపడుతున్న మాదిగలకే టికెట్ ఇవ్వాలనిమంత్రిని కోరారు. పెద్దపల్లిలో జనాభా దృష్ట్యా మాదిగలు అధికంగా ఉన్నా, ఇప్పటి వరకు ప్రాతినిధ్యం వహించే అవకాశం రాలేదని అన్నారు. స్థానిక నాయకుడికి అవకాశం కల్పించడం ద్వారా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ స్థానిక మాదిగ కాంగ్రెస్ నాయకుడికి ఇచ్చినట్లయితే ఎన్నికల్లో ఊరూర తిరిగి ప్రచారం చేసి గెలిపించుకుంటామని అన్నారు. దీనికి మంత్రి దామోదర రాజనర్సింహా సానుకూలంగాస్పందించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎఐసిసి కార్యదర్శి సంపత్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంత రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, మైస రాజేష్, జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, కాంపెల్లి సతీష్, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాం తదితరులున్నారు.



# ప్రారంభమైన మహబూబా దర్గా ఉర్సు ఉత్సవాలు

పెన్‌పహాడ్,25జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని ధూపహాడ్ గ్రామంలో మహబూబా దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం దీపారాధనతో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు గోపగాని చిన్న వెంకటేశం , ఆయన కుమారులు ముజువారి సైదులుతో కలిసి దీపారాధనతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉర్సు ఉత్సవాలకు నాంది పలికారు. నేడు పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా నుండి నిర్వాహకుల ఇంటివద్దకు తీసుకువచ్చిన పవిత్ర గంధాన్ని అందుకోవడానికి మండలంతోపాటు వివిద గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరు కానున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు గోపగాని సందీప్, హుస్సేన్, గురవయ్య,సైదులు ,లక్ష్మినారాయణలు తెలిపారు. దర్గావద్ద తినుబండారాల షాపులు



వెలిశాయి.భక్తులు వారి మొక్కులను చెల్లించనున్నారు.అదేవిదంగా నాగదేవత వద్ద మహిళలు ప్రత్యేక నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలు ఈ నెల 27 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం


మఠంపల్లి జనవరి 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందర్నీ ఆకర్షించుకున్నారు. అన్ని తరగతి క్లాసుల్లో విద్యార్థులు మంచి బోధన చేసి ఉపాధ్యాయుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌గా నమిల ప్రసన్న, ఎంఈఓగా ప్రభాష్, ఉపాధ్యాయులుగా పెండెం అక్షిత, తనిష్క, నిహారిక, సువర్చల, హర్ష, శ్రీనిధి, అప్సరా, భవిష్య, యశ్వంత్, కౌశిక్, రోహిత్, భూపతి, నరేష్, జేమ్స్, విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సందిల రాజు గౌడ్, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, బాలకృష్ణ, శైలజ, రాధా, లావణ్య, సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా బీఎల్ఓ శ్రీవాణి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ దినోత్సవ వేడుకలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జెండగే చేతుల మీదుగా ఉత్తమ ఎన్నికల బూత్ లెవల్ అధికారిగా మురారిశెట్టి శ్రీవాణి ప్రశంస పత్రం అందుకున్నారు. ఉన్నత అధికారులు ప్రశంసించారు.

## హైద్రాబాద్‌కు తరలిని కాంగ్రెస్ నాయకులు

మోతె,25జనవరి,ప్రభాతవార్త:



నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిల పిలుపుమేరకు హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు మండలం నుండి కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సమావేశంలో బూత్‌స్థాయి ,మండల,జిల్లా స్థాయి కమిటీలకు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయంకోసం,పార్టీ కోసం అనునిత్యం ప్రజలతో మమేకం అయ్యి పని చేయాలని దిశా నిర్థేశం చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పందిళ్లపల్లి పుల్లారావు, సామా వెంకట్‌రెడ్డి, ఎం.గురువారెడ్డి, నూకల మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, ఉర్లుగొండ సర్పంచ్ మామిడి అనిత వెంకటేశ్వర్లుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్,25జనవరి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం హైద్రాబాద్‌లో జరిగిన బూత్‌స్థాయి సమావేశానిఇక మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని బూతు స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని , రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 17కు 17 స్థానాలు గెలిపించుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి తరలివెళ్లినవారిలో నాయకులు నారాయణ,ప్రవీణ్‌రెడ్డి, ధరావత్ రవీందర్ నాయక్, దుబ్బల నాయక్, నూనవత్ రమేష్ నాయక్, గార్లపాటి వెంకట్‌రెడ్డి, నూనవత్ మంచా నాయక్, నునావత్ నరేష్, చామకూరి రాంబాబు, జనార్ధన్, భూక్య జామా నాయక్, కోటయ్య,సైదులు, ,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ బీఎల్‌వోలుగా పోచంపల్లి నుండి ఇరువురు ఎంపిక

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని భువనగిరిలో జరిగిన ఓట్ల దినోత్సవ కార్యక్రమంలో పోచంపల్లి మండలానికి చెందిన ఇరువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతు కే.జెడంగి చేతులమీదుగా సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఉత్తమ బిఎల్‌వోలుగా కొండమడుగు హేమలత, చెరువు మంగ అను ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు భాస్కరరావు, ఎమ్మార్వో వీరబాహి తదితరులు ఉన్నారు.

సూర్యాపేట వార్త

## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మోతె,25జనవరి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డిటిఎఫ్ మోతె మండల శాఖ ఆధ్వర్యంలో 2024 సంవత్సర డైరీ ,క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి నిబద్దత, సామాజిక బాధ్యతగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పని చేస్తుందని అన్నారు. అనంతరం డిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ చెరుకు సింహాద్రి మాట్లాడుతూ ప్రసుత్త ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలతో స్నేహపూర్వకంగా సంబంధాలు కొనసాగిస్తూ ,వారి సమస్యలను పరిష్కరించాలని , ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ,బడ్జెట్‌లో 10శాతం నిధులు కేటాయించాలని అన్నారు. అదేవిదంగా పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని, పఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు అనంతుల వెంకన్న, గురజాల రమేష్, రాంబాబు, బి.శ్రీనివాసచారి, లింగ నాయక్, మామిడి శ్రీను, వెంకటేశ్వర్లు, రాములు, సురేష్, సాజిద్, పద్మ,ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

ఆత్మకూర్,25జనవరి,ప్రభాతవార్త:

ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామీణ అభివృద్ధి చేసుకోవాలని ఎంపిపి మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు.గురువారం ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడాఉ. 2024-25 వార్షిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అందిస్తున్న నిధులతో అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికను మండల సర్వసభ్య సమావేశం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మలుసూర్ నాయక్, సూపరిండెంట్ దయాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఉయ్యాని ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, ఎంపిటిసిలు , తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్ల పంపిణి

ఆత్మకూర్,25జనవరి,ప్రభాతవార్త:

లైన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్పందన ఆధ్వర్యంలో గురువారం ఆత్మకూరు(ఎస్) గ్రామంలో 10మందికి, వాల్యాతండాలో అరుగురు నిరు పేదలకు , వృధ్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు తంగెళ్ల లక్ష్మికాంత్‌రెడ్డి, లీగల్ ఎవేర్‌నెస్ జిల్లా చేర్‌పర్సన్ నాతి సవేందర్ కుమార్, సిహెచ్.వేణుగోపాల్,ఏ సుధాకర్,ఎస్.సుధాకర్, వి. సత్యనారాయణ రావు, ఎన్.భిక్షమారెడ్డి, జలగం మల్లేష్, గునిగుంటి భిక్షం, పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### ..తహసీల్దార్ ప్రకాష్‌రావు

ఆత్మకూర్,25జనవరి,ప్రభాతవార్త:

ఓటు హక్కు లేనివారు తప్పక ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ప్రకాష్‌రావు తెలిపారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ప్రజా స్వామ్యంలో ఓటు పవిత్రమైనదని, వయోజనులు తప్పక ఓటు హక్కు నమోదు చేసుకోవాలనా్రఉ. ఓటు యొక్క ప్రాముఖ్యతను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు అలివేల, నారాయణరెడ్డి, ఆర్ఐ అజయ్ , కార్యదర్శి కల్పన, ప్రధానోపాద్యాయులు ఆనంద్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరి స్కూల్ అక్రమాలపై ఎంఈఓ విచారణ

**-చర్యలు తీసుకోవాలంటూ పేరెంట్స్ లిఖితపూర్వక డిమాండ్**

**-అధిక ఫీజు తీసుకున్నారని ఎస్ఎస్‌సి విద్యార్థుల లిఖిత పూర్వక వివరణ**

**-పూర్తి నివేదిక డీఈఓకు సమర్పిస్తానన్న ఎంఈఓ**

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేటలోఓని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరుగుతున్న అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై విద్యాశాఖ గురువారం విచారణ చేపట్టింది. ఎంఈఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి బృందం పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. అధిక ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు అధిక ధరలకు పాఠశాలలో విక్రయించడం, పేరెంట్స్ పట్ల కనీస గౌరవ మర్యాద లేకపోవడం, పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, విద్యార్థుల సంఖ్యకు అనుగునంగా మూత్రశాలలు లేకపోవడం, విద్యార్థులను వాతలు వచ్చేలా దండించడం, సరిగ్గా వసతులు లేని బస్సులను నడిపించడం, ఫేక్ పేరంట్స్ కమిటీతో డబ్బులు దండుకోవడం, కొందరి పేరెంట్స్‌పై ఆరోపణలు చేస్తూ బెదిరించడం, ఎస్ఎస్సి పరీక్ష ఫీజు ఎక్కువగా వసూలు చేయడం, అబద్ధాలాడుతూ కొందరి పిల్లల్ని మానసికంగా బాధ పెట్టే ప్రధానోపాధ్యాయురాలు ఉండడం, రెండు సంవ్సతరాలుగా నిబంధనలను ఉల్లంఘిస్తూ కేవలం డబ్బు కోసమే పాఠశాలను నడపడం వివరాలను పేరెంట్స్ లిఖితపూర్వకంగా ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు వచ్చిన 10వ తరగతి విద్యార్థులనుండి ఎస్ఎస్సి పరీక్ష ఫీజు రూ.125లకు బదులు రూ.700 వసూలు చేసినట్లు విద్యార్థులు లిఖితపూర్వకంగా ఎంఈఓకు అందజేశారు. పూర్తి వివరాలను సేకరించిన ఎంఈఓ జంగిటి కృష్ణ బృందం జిల్లా విద్యాధికారికి నివేదిక సమర్పించనున్నట్లు విద్యాశాఖ ఆదేశాల మేరకు తర్వాత చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు.

## పేదింటి ఆడ బిడ్డ పెళ్ళికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు(ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సయ్యద్ చాంద్ పాషా కూతురు వివాహానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, మండల పార్టీ ఉపాధ్యక్షులు దారం ఆంజనేయులు గుప్తా, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేశ్వరం మధుసూదన్, ఖమ్మం పాటి స్వామి గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి, బోడ చంద్రమౌళి, బెజ్జరబోయిన లక్ష్మణ్ ముదిరాజ్, యువజన నాయకులు నల్ల మహేష్, బూషి సాయిబాబా, సీనియర్ నాయకులు చుంచు సుభాష్, చుంచు రాజయ్య, బూషి యాదగిరి, శివరాత్రి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డికి బుడిగ పెంటయ్య గౌడ్ వినతి

రాజాపేట ప్రభాతవార్త:



రఘునాథపురం గ్రామ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకు స్థాపనలో పాల్గొన్న సందర్భంగా వారికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాల్వ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బుడిగ పెంటయ్య గౌడ్ కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. నిధుల మంజూరుకి సానుకూలంగా స్పందించడంతో బుడిగ పెంటయ్య గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గౌటే పద్మ లక్ష్మణ్ ఇటీవల మరణించిన చెరుకు భీమరాజు కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌటే రాజు, కొడకండ్ల వెంకటేస్, మేడిశెట్టి సురేందర్, బెడిదే రాజయ్య, గౌటే బాలరాజ్, వరిమడ్ల కనకయ్య, కొంక భాస్కర్, పెద్దోళ్ల ప్రభాకర్, రాంగోళ్ల శీను, పుంటికూరి మంకయ్య, పెద్దోళ్ల సమ్మయ్య, గజ్జల రాజు, మామిడి రాజు, గౌటే సత్తి, కృష్ణ, సున్నంబటి రాజు, గౌటే భాస్కర్, నరిశెట్టి కనకయ్య, దోమల అంజి, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమరాజు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.

## రాజాపేటలో జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ

రాజాపేట ప్రభాతవార్త:



జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశాన్ని పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ పార్టీ బూతు ఏజెంట్లు

నాగారం ప్రభాతవార్త:



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగే బూత్ స్థాయి ఏజెంట్ల మీటింగ్‌కి నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల బూత్ స్థాయి ఏజెంట్లు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సమావేశానికి తరలివెళ్లిన వారిలో, బండగొర్ల నరేషన, మంగదుడ్ల దాశరధర, సంగిశెట్టి మదర్ బత్తుల కరుణాకర్, వెంకటరెడ్డి, శ్రీను, కరుణాకర్, కన్నెబోయిన అంజయ్య, సాయికుమార్, మహేందర్, నరేష్, భాను, అవిలయ్య, రమేష్, నాగార్జున, మధు, కరుణాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## ఓఎస్‌సీలకు కావాల్సిన వసతులు కల్పించాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



పెద్దగూడ గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఇటుక తయారీ బట్టి సమీపంలో బడి బయటి పిల్లల (ఓఎస్‌సీ) సర్వేలో భాగంగా పెద్దగూడ గ్రామ పరిధిలోని ఇటుక బట్టీలను క్వాలిటీ కో.ఆర్డినేటర్ జే.శ్రీనివాస్ బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా సందర్శించారు. ఈ సర్వేలో దాదాపుగా 126 మంది బడి బయటి పిల్లలను గుర్తించడం జరిగింది. వారి కొరకు ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్‌ను సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇచ్చి, వారికి కావాల్సి న వసతులు కల్పించాలని యజమానులను కోరారు. ఈ సర్వేలో క్వాలిటీ, ఓఎస్‌సీ కో.ఆర్డినేటర్ జే.శ్రీనివాస్‌తో పాటు జూలూరు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పీ.ప్రభాకర్, కాంప్లెక్స్ సీఆర్పీ కే.కృష్ణ పాల్గొన్నారు. పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దాదాపు 5 వర్క్‌సైట్ స్కూల్‌లను పరిశీలించారు.

## ప్రతి గ్రామపంచాయతీలో లేబర్‌ని పెంచి ఉపాధి కల్పించాలి

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీలో లేబర్‌ని పెంచి వారికి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఈ సమావేశం నందు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డీఎల్పీవో సాధన, ఎంపీడీవో గీతారెడ్డి, ఎంపీవో కేదారేశ్వర్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్, అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో నూతన ఓటర్ నమోదుపై అవగాహన

రాజాపేట ప్రభాతవార్త:



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజాపేట బీజేవైఎం మండల అధ్యక్షులు బూరుగు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నమో నవమాత్ దాత నూతన ఓటర్లతో ప్రత్యక్ష ప్రసారంలో ప్రధాన మంత్రి నరేందర్ మోడీ ఏర్పాటు చేశారు. పాల్గొన్న నూతన ఓటర్లకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్ పాల్గొని ఓటు ఆవశ్యకత తెలియజేశారు. జిల్లా బాధ్యులు రాజ్యం నగేష్, రంగ కరుణాకర్, బుడిగ కరుణాకర్, మండల బాధ్యులు మార్క్ శివ, వట్టెం శ్రీకాంత్, చింతం వేను, ఊట్కూరు భాను, భీమ గాని శివ, శివ, భారతీయ జనతా పార్ట మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఉపాధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, కార్యకర్తలు, నూతన ఓటర్లు పాల్గొన్నారు.

# రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## - సిపిఐ జిల్లా కమిటి సభ్యులు ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ జనవరి 25 ప్రభాతవార్త

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.ససూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. గురువారం ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో మండల సిపిఐకార్యదర్శి యల్లబోయిన సింహాద్రితో కలిసి మాట్లాడుతూ గత సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులవలన గత 10సంవత్సరాలుగా ఎన్నడు లేనంతగా సాగర్, శ్రీశైలండ్యాంలు డెడ్ స్టోరేజీకి వెళ్లాయని, నీటి లభ్యత కావడం చాలా కష్టతరంగా ఉన్నందున పైగా ఒక తడికైనా సాగర్ నీరు విడుదల చేయాలని రైతాంగం నుంచి కూడా ఒత్తిడి వస్తు న్న విషయాన్ని అధికారులు, ప్రభుత్వం గమనించాలని కోరారు. నీటి



లభ్యత ఉన్న ప్రాంతాల నుంచి నీటి లభ్యత లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.





# ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ బహుకరణ

నేరేడుచర్లటౌన్ జనవరి 25 ప్రభాతవార్త





నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, రూ.11వేల విలువగల మైక్‌సెట్‌నుమాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షిస్తూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంత పాఠశాలలకు అవసరమైనసదుపాయాలను సమకూరుస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్‌రెడ్డి లయన్స్‌క్లబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కె.సూర్యనారాయణరెడ్డి, ఎంజెఎఫ్ లైన్ కట్ట శ్రీనివాసరెడ్డి, సభ్యులు కొణతం ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు వై.నరసకుమారి, రషీద్‌ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నర్సింహారావు, మాధవి, భవాని, రవి, కృష్ణ, ప్రసాద్, శ్రీనివాసరావు, స్రవంతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నేరేడుచర్లటౌన్ జనవరి 25 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం అని నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా స్థానిక అరవిందో డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే భారత ప్రజాస్వామ్యం ఆదర్శనీయమన్నారు. మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధంలాంటిదన్నారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం జాతీయ ఓటర్ దినోత్సవం అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్





సభ్యులు బట్టు మధు, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, జిలకర రామస్వామి, కళాశాల అద్యాపక బృందం, శ్రీధర్, ప్రభాకర్, లింగారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు

మేళ్లచెరువు జనవరి 25 ప్రభాతవార్త



స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో, మండలంలోని పలు గ్రామాలలో గురువారం జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా ముగ్గుల పోటీలు, ప్రతిజ్ఞలు, సదస్సులు, సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి ఓటు హక్కు, ఓటు బాధ్యతలు, నూతన నమోదు, సవరణలు, గ్రామాలవారీగా ఓటర్ల జాబితాను వివరించి ఓటర్లకు ఓటు హక్కు గురించి, నమోదు గురించి చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ పోలేని జ్యోతి, డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు, గార్లపాటి వాసుదేవరావు, మంత్రిప్రగడ శశిధర్, ఉల్లి ప్రియాంక, బొగ్గవరపు శ్రీదేవి, కర్నాటి లక్ష్మమ్మ, సామిలేటి శ్రీలత, రెడపంగు రత్నకుమారి, జనిగ వెంకటనర్సమ్మతోపాటు అన్ని గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, బూత్ లెవల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రెవిన్యూసిబ్బంది, అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

## - రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త

రాజ్యాంగం ప్రజల చేతికి వజ్రాయుధంలాంటి ఓటు హక్కును ఇచ్చిందని అది దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందని విశ్రాంతఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ - ఓటర్ల బాధ్యత అవగాహన కార్యక్రమం కళాశాల ప్రధానోపాధ్యాయులు మల్గిరెడ్డి భీమార్జున్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ ఓటును మద్యానికి, డబ్బుకు, కులం, మతం వంటి అంశాలకులోనై అమ్ముకోవడం ఇప్పుడున్న సమాజంలో సాధారణమైపోయిందని, దీనిని మార్చాల్సిన బాధ్యత నేటి





యువత చేతిలోని ఓటులోనే ఉందని అన్నారు. ఓటర్లు చైతన్యవంతులైనప్పుడే ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకొని ఆదర్శవంతమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించవచ్చన్నారు. అనంతరం విద్యార్థుల చేత ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు హక్కుకై అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 25 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఓటు హక్కుకై అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో పట్టభద్రుల ఓటు నమోదుకు సంబంధించి వివిధ రాజకీయపార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు గతంలో ఎమ్మెల్సీ ఓటు ఉన్నా మరల ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీలో ఓటు నమోదుకోసం నవంబర్ 1, 2020నాటికి డిగ్రీ పాస్ అయిన వారు అర్హులన్నారు. ఎమ్మెల్సీ ఓటు హక్కుకు ఫిబ్రవరి 6వరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయబడతాయన్నారు. మార్చి 14వ తేది వరకు మళ్లీ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఓటు నమోదుకోసం ఆన్‌లైన్‌లో కానీ, ఆఫ్‌లైన్‌లో కానీ ఫారం 18 నింపి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఎలక్షన్ డిటి కమలాకర్, పార్టీల నాయకులు చిలక కిశోర్, కె.నర్సింహారావు, వై.నర్సింహారావులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 25 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ 2వ లెవల్‌లో ప్రతిభ కనబరిచి నగదు బహుమతులతోపాటు మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. గురువారం ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధృవపత్రాలు అందజేసి అభి నందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుండి 96 మంది విద్యార్థులు 2వ లెవల్ పరీక్షలో పాల్గొనగా 5గురు విద్యార్థులు ఒక్కొక్కరు రూ.1000లు నగదు బహుమతి, 15మందికి సర్టిఫికెట్లు, మరో 40మంది మెరిట్ సర్టిఫికెట్లు ఈ పోటీలో పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జులు ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, నాగకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా పుష్య పూర్ణమి అభిషేకములు

మేళ్లచెరువు జనవరి 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళసమేత వెంకటేశ్వరస్వామి ఆలయం లో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పుష్యపూర్ణమి అర్చనలు, అభిషేకములు, సహస్రనామ పారాయణములు, సప్తహారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ దివ్యరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్, అంగన్‌వాడీ రాధాల ఆధ్వర్యంలో ప్రజలకు ఓటు విలువ తెలియాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో తహసీల్దార్ దివ్యరెడ్డి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం అని అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసరమని జనవరి 25న ఓటర్ దినోత్సవం సందర్భంగా యువకులు ఓటు హక్కు పొందడానికి ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాలలో దరఖాస్తులు తీసుకోని కొత్త ఓటర్లను నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భారత పౌరులమైన మనం ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల వాతావరణాన్ని నిలబెడతామని మతం జాతి కులం వర్గం భాష ప్రాంతం వంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో



నిర్భయంగా ఓటును వేద్దామని విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు ప్రజలతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, లోక్యానాయక్, జనార్దన్‌రెడ్డి, నరసింహ, లింగారెడ్డి, అశోక్‌రెడ్డి, సూర్యనాయక్, వెంకటయ్య, సుధాకర్, సంపత్‌కుమార్, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ అందుగుల ప్రవీణ్, బిఎల్‌వోలు జ్యోతి, శోభ, మాణిక్యమ్మ, వెంకటమ్మ, మేరి, లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది

### - సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త




ఓటు హక్కే ప్రజాసా ్వమ్యానికి పునాది అని సీనియర్ సివిల్ జడ్జి శా ్యంకుమార్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆర్డీవో జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ కొత్త బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు అధికారులు, నాయకులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ మాట్లా డుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడిన రోజు గుర్తుగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దేశంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. రాజ్యాంగం ద్వారా పొందిన ఓటుద్వారా సరైన నాయకుడిని ఎన్నుకున్నరోజు నిజ మైన ప్రజాస్వామ్యం సాధించినట్లవుతుందన్నారు. అదేవిధంగా ఎవరికి కూడా రెండుచోట్ల ఓటు హక్కు కలిగి ఉండరాదని, అలా కలిగి ఉంటే ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి, ఏజిపి గోపాలకృష్ణ, డిటిలు కమలాకర్, సుధారాణి, ధర్మూరి వెంకటేశ్వర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## పేద ప్రజలకు సహాయం చేస్తూ మానవత్వం చాటుకున్న సర్పంచ్

కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త

కొండమల్లేపల్లి మండల పరిధిలో గల దంజిలాల్ తండా గ్రామపంచాయతీలో గత సంవత్సరం నుండి తండాలో ఏ వ్యక్తి మృతి చెందిన మృతుని బంధువులకు తండా వాసులకు గ్రామ సర్పంచ్ రామావత్ లలిత భీమ్‌సింగ్ నాయక్ ఉచితంగా తన సొంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అదే క్రమంలో వడిత్య గోపాల్ నాయక్ అనే వ్యక్తి(39) బుధవారం రాత్రి ఆకస్మాత్తుగా మృతి చెందారు. దంజిలాల్ తండా గ్రామ సర్పంచ్ రామావత్ లలిత భీమ్‌సింగ్ నాయక్ మృతి చెందిన వద్య గోపాల్ మృతదేహాన్ని చూడడానికి ఆయా గ్రామాల నుండి వచ్చిన బంధువులకు తండా వాసులకు దహన సంస్కారాల అనంతరం మృతుని బంధువులకు గురువారం ఉచితంగా అన్నదానం నిర్వహించారు. గ్రామాన్ని



అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ గ్రామంలో ఎవరైనా చనిపోయిన కుటుంబాలకు వారి బంధు మిత్రులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు పొందుతున్నారు. చనిపోయిన కుటుంబాల బంధువులు ఉచితంగా అన్నదానం నిర్వహించిన సర్పంచ్ రమావత్ లలిత భీమ్‌సింగ్ నాయక్‌కు దంజిలాల్ తండా గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మంగ్యానాయక్‌ను అభినందించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించినందుకు రాష్ట్రంలో టాప్ 7లో నిలిచిన కొండమల్లేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడావత్ మంగ్యనాయక్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీప్ దాస్ మున్షి అభినందించి డోర్ టు డోర్ కాంగ్రెస్ ఉత్తమ ప్రచార ధృవపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం కావడానికి డోర్ టు డోర్ ప్రచారం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తులో పార్టీలో ప్రభుత్వంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్ మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించి ఎల్లప్పుడు తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఇంటింటి ప్రచారంలో టాప్ 10లో రావడానికి సహకరించిన టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారని

## రిపబ్లిక్ డే రోజున మాంసం విక్రయాలు నిషేధం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 25 ప్రభాతవార్త

జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో మాంసం విక్రయాలు నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలోని చికెన్, మటన్, ఫిష్, ఇతర మాంసం విక్రయ దుకాణాలన్నీ 26న మూసివేయాలని ఏ విధమై న మాంసం విక్రయాలు చేయరాదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానాలు విధించనున్నట్లు తెలి పారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

తుంగతుర్తి, జనవరి 25:

మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి స్థానిక తహసీల్దార్ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ నేడు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్క ఓటరు తను నిస్వార్థంగా ఎవరి భయభ్రాంతులకు గురి కాకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో అతిముఖ్యమైన హక్కు ఓటు హక్కు అని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో డీటీ హరిచంద్రప్రసాద్, ఎంపీడీఓ బీమ్‌సింగ్‌నాయక్ , ఆర్ఐలు మహమ్మద్ అలీ, రవీందర్‌రెడ్డి, ఎంఈఓ బోయిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య ఏటీఎం ఏపీఓలు రింగు కృష్ణ, నర్సయ్య, సీసీ గడ్డం యాదగిరిరెడ్డి, దశరథ, పెండెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

ప్రభాతవార్త సూర్యాపేట:

జిల్లా కేంద్రంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అదనపు కలెక్టర్ ఎ.వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. పాత ఎస్పీ ఆఫీస్ పరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా నిరంతర విద్యుత్, మెడికల్ స్టాల్స్, తాగునీరు, డయాస్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రోటోకాల్ విషయంలో ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. స్టాల్స్ వద్ద ఆయా శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడుకలకు హాజరు కావాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇన్‌చార్జీ ఆర్డీవో కృష్ణయ్య, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు పెట్టాలి

పెద్దవూర, జనవరి 25:

కార్యాలయాల్లో సమాచార హక్కు బోర్డులు పెట్టాలని మండల సమాచార హక్కు చట్టం మండలాధ్యక్షులు మూల శేఖర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005ను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. బోర్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. పౌరులకు, సిబ్బందికి సమాచార హక్కు చట్టం –2005పై అవగాహన పెంచుటకు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో 6నెలల ఒకసారి అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. సమాచార హక్కు చట్టం 2005 సమర్థవంతంగా అమలు అయ్యేలా తగు ఆదేశాలను వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలిపారు.

## బత్‌స్థాయి కమిటీ సమావేశాలలో పాల్గొన్న మండల నాయకులు

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పిసీసీ ఆధ్వర్యంలో హైద్రాబాదులోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన బూత్ స్థాయి కమిటీ సమావేశాలకు నార్కట్‌పల్లిమండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నేతృత్వంలో మండల నాయకులు , ప్రజాప్రతినిధులు సమావేశం లోలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై కూలంకుశంగా చర్చించినట్లు సమాచారం.సమావేశాలకు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజి ఎంపిటిసి సిలివేరు గిరి, జాల సైదులు, తొలుసూరి నర్సింహ్మా, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి


*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



బాలికలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని, మెరుగైన విద్య, వైద్య సదుపాయాలను పొందడం వారి హక్కు అని అక్కెనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశం, అంగన్వాడి టీచర్లు పద్మ, ప్రభావతిలు అన్నారు.జాతీయ బాలికల దినోత్సవం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెటి బచావో బేటి పఢావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, భ్రూణహత్యల కారణంగా తగ్గుతున్న బాలికల నిష్పత్తి, అమ్మాయిల అక్రమ రవాణా, శారీరిక ఎదుగుదలకు కావలసిన పౌష్టికాహారం ప్రాముఖ్యత వంటి విషయాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు అనిత, హైమ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహునికి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



మండలంలోని శాపల్లి గ్రామంలో కొలువుదీరిన కమలాద్రి శ్రీ లక్ష్మి నరసింహ్మాస్వామి వారి దేవాలయంలో వైభవంగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా గురువారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్య క్రమానికి నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల ప్రజలు ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని ఆయన భగవంతుణ్ణి కోరుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలు, స్వామి వారి శేష వస్త్రాలను, తీర్ధ ప్రసాదాలను అందజేశారు.ఆయన వెంట ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి

### ఆక్రమణలను నివారించడంలో అధికారులు విఫలం

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను వెంటనే తొలగించి పూర్తి స్థాయిలో భూమిని ప్రజా అవసరాలకు వాడాలని కొర్తుఊ నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ మండల ప్రజలందరూ వినియోగించుకునేందుకు ఉన్న ఒకే ఒక్క స్థలం కూరగాయల అండగి స్థలమని, దాన్ని కూడా ఆక్రమించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం పరికాద్నారు.ఆక్రమ కట్టడాలను తొలగించాలని 2023 జూన్ లోనే గ్రామపంచాయితీ పాలకవర్గం తీర్మానించినప్పటికీ ఆరు నెలలు దాటుతున్నా ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని, ప్రజల ఆస్తులు కాపాడడంలో అధికారులు విఫలమవు తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా స్పందించకుంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.



## గణతంత్ర రాజ్యభావనకు పునాది ఓటు

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*



ప్రజలే అత్యున్నత శక్తిమంతులుగా గుర్తించడమే నిజమైన గణతంత్రమని అట్టి భావనకు పునాది శక్తి ఓటు అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.శనివారం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించి ఇందులో భాగంగా విద్యార్థులతో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను చేయించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ తమ ఓటును నిస్వార్థంగా దారశనికతతో వినియోగించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ప్రజాస్వామ్య న్యాయనర్ణేతలుగా ప్రజలకు అందిన అత్యున్నతమైన శక్తిని సద్వినియోగ పరుచుకుని ప్రజా ప్రభుత్వాల ఏర్పాటుకు విద్యావంతులు పాటు పడాలని అన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, ప్రోగ్రాం ఆఫసర్లు డా॥సైదులు, డా॥నలకంఠం, శేఖర్, డా॥స్వప్న తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి

*నార్కట్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త*




భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి అందిన పదునైన ఆయుధం ఓటును ప్రజలు సద్వినియోగపరుచుకుని తమ ఉజ్వల భవిష్యత్తుకు న్యాయం చేసే ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు తోడ్పడాలని నార్కట్‌పల్లి మండల తహశిల్దార్ పద్మ అన్నారు.గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహశిల్దార్ కార్యాలయంలో ఆమె ప్రజాప్రతినిధులు, ఓటర్లు మరియు సిబ్బందితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి,డిటి అజాం ఖాన్ , ఆరై తరుణ్, ఎస్‌ఏ విజయ, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, కార్యాలయ సిబ్బంది, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌డీలర్లు సమయపాలన పాటించాలి

*డిండి,జనవరి 25,ప్రభాతవార్త*



డిండి మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో గురువారం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి డీలర్లతో సమావేశం నిర్వహించిన తహశీల్దారు తిరుపతయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలములో ప్రతి రేషన్ షాప్ డీలర్ ఈ కేవైసీ పూర్తి చెయ్యాలని అదేవిధంగా డీలర్లు సమయపాలన పాటించి ప్రతినెల 23 తారీకు వరకు రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయలన్నారు. మండలంలో ఎక్కడైనా బినామీ డీలర్లు ఉన్నచో వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రేషన్ దుకాణాలలో రేషన్ డీలర్ లేదా వారి కుటుంబ సభ్యులు మాత్రమే దుకాణం నిర్వహించాలని తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి జనవరి 25 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకు లు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయం లో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసి డ్రైవర్లకు పురస్కారాలు అందజేసిన రీజినల్ మేనేజర్ శ్రీలత

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



డ్రైవర్స్‌డే సందర్భంగా హన్మకొండ బస్టాండ్‌లో ఆర్టీసి డ్రైవర్లందరికి రీజినల్ మేనేజర్ జై శ్రీలత బహుమతులు అందజేశారు. ఆర్టీసి పురోగతికి ప్రగతి చక్రాల రథసారలు అయిన డ్రైవర్లకు పురస్కార అవార్డులు స్వీట్లు అంద జేయ వలసిందిగా ఎండి విసి సజ్జనార్ ఆదేశానుసారం వారికి రీజినల్ మేనేజర్ జె.శ్రీలత, డిప్యూటి రీజినల్ మేనేజర్ శ్రీ.భానుకిరణ్(ఓ) డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు(ఎం), వరంగల్ వన్ డిపో మేనేజర్ మోహన్‌రావు, వరంగల్ టూ డిపో మేనేజర్ జీ.సురేష్, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్‌సింగ్, వన్‌డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, టు డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, హన్మకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, టూ డిపో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, హన్మకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ నజీయా బేగం, సూపర్వైజర్లు, కార్మికులు తది తరులు పాల్గొన్న కార్యక్రమంలో ఆర్టీసి డ్రైవర్లకు రీజినల్ మేనేజర్ స్వీట్లు బహుమతిగా అంద ేజేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లా డుతూ రాభోయే మేడారం జాతరకి డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడిపి ప్రయా ణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చుటకు కృషి చేయాలని సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని కొనియాడుతూ డ్రైవర్లకు శుభా కాంక్షలు తెలియజేశారు.

## విజేతలకు బహుమతుల పంపిణీ



**కట్టంగూర్, జనవరి 25,ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక హైస్కూల్‌నందు గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈసందర్భంగా ఉత్తమంగా వేసిన ముగ్గులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ దొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, డిప్యూటీ తహశీల్దార్ జూకూరు సుకన్య, ఎంఆర్ఐ సిరిగిరి కుమార్‌రెడ్డి, రెవెన్యూ, అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు



**నడిగూడెం జనవరి 25 ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలో ద్వితీయ బహుమతి పొందిన మండల ఉపాధ్యాయులకు గురువారం ప్రశంసా పత్రాలను అందజేశారు. కబడ్డీ పోటీల్లో ద్వితీయ బుహుమతి పొందిన నడిగూడెం మండల టీచర్ ్స టీం కెప్టెన్ బుర్రి శ్రీనివాస్, గోపిరెడ్డి, మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, గోవిందరెడ్డి, రవి, వెంకటేశ్వర్లు తదితరులకు జిల్లా జడ్జి, అడిషనల్ కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను, నగదు బహుమతిని అందుకున్నారు. ఈ సంద ర్భంగా మండల విద్యాశాఖాధికారి సలీం షరీఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులను అభినందించారు.

## చెత్తకుప్పలో పడేసిన పసికందు మృతి



**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**

పట్టణ కేంద్రంలోని వాసవి నగర్‌లో నిన్న బుధవారం సంచలనం రేగిన చెత్తకుప్పలో దొకిరిన పసికందు ప్రాణాలను కాపాడడానికి హైదరాబాద్ నిలోఫర్ చిన్న పిల్లల ప్రత్యేక వైద్యులు చేసిన ప్రయత్నం చేయి దాటి పసికందు ప్రాణాలు గాలిలో కలిశాయి. నిలోఫర్ చిన్న పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రమే పసికందు మృతి చెందాడని డాక్టర్లు నిర్ధారించారు. మృతి చెంది అభం శుభం తెలియని పసికందు తల్లిదండ్రులు ఎవరు అనే కోణంలో ఐసిడిఎస్ కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పూర్తి సమాచారం కొరకు కొండమల్లేపల్లి ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలలో నమోదైన గర్భిణీ వివరాలను మృతి చెందిన బాబు తల్లిదండ్రులు ఎవరనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి : కలెక్టర్ హరిచందన






**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** 18 సంవత్సరంలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవడంతోపాటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.గురువారం 14 వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్.జి.కళాశాలవద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఐఏఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీలో'నేను ఓటరుగా గర్విస్తున్నాను' 'నేను తప్పక ఓటు వేస్తున్నాను' అనే ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఎన్జీ కళాశాల వద్ద నుండి వయా రామగిరి మీదుగా క్లాక్ టవర్ వద్దకు నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈర్యాలీలో జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, జడ్‌పిసిఈఓ.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్‌డిఓ రవి, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు,వివిధ శాఖల జిల్లాఅధికారులు, పలు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,ఎన్‌సిసి ఎన్.ఎస్.ఎస్, స్కౌట్స్ విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ప్రజలందరూ ప్రజాస్వామ్య వ్యవస్థ లో భాగస్వాములే అన్నారు.భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటర్ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నూతనంగా నమోదైన యువ ఓటర్ లకు జిల్లా కలెక్టర్ ఫోటో ఓటర్ గుర్తింపు ఎపిక్ కార్డ్ లు పంపిణీ చేశారు.90సంవత్సరంలు దాటిన వయో వృద్ధులైన ఓటర్ లను కలెక్టర్ శాలువాతో సన్మానం చేశారు.

# ధాన్యం రవాణాపై పౌరసరఫరాలశాఖ కమిషనర్ సమీక్షా

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్





**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్.చౌహాన్ గురువారం పౌర సరఫరాల సంస్థ ద్వారా ధాన్యం రవాణా .కాంట్రాక్టర్‌లకు చెల్లించే షెడ్యూల్ ఆఫ్ రేట్ ఖరారుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టేట్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు.స్టేట్ లెవెల్‌కమిటీలో రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్‌తో పాటు నల్గొండ జిల్లా కలెక్టర్,కామారెడ్డి జిల్లా కలెక్టర్,రవాణా శాఖ సంయుక్త కమిషనర్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.నల్గొండ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈసమావేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు,బియ్యం గోదాంల నుండి ఎం.ఎల్.ఎస్.పాయింట్‌లకు రవాణా కు షెడ్యూల్ రేట్‌లు ఖరారు పై వి.సి.ద్వారా చర్చించారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్,పౌర సరఫరాల సంస్థ డి.యం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 30ఫోన్లను బాధితులకు అందజేసిన పోలీసులు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** సిఈఐఆర్ పోర్టల్ ద్వారా నల్లగొండ 2టౌన్ పరిధిలో పోగొట్టుకున్న,చోరికి గురైన మొబైల్ ఫోన్లను గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 30 మంది బాధితులకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నల్లగొండ డిఎస్పీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోయిన లేదా దొంగలించబడిన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ అనే వెబ్ సైట్‌లో సంబంధిత వివరాలను నమోదు చేసుకున్నట్లైతే అలాంటి మొబైల్స్ ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుంది అని తెలిపారు. ఈ పోర్టల్ యొక్క ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమని, ఎవరైతే వినియోగదారులు వారి పోయిన మొబైల్స్ వివరాలను ఈ రిపోర్టర్ లో నమోదు చేసుకోవడం వల్ల సులువుగా గుర్తించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా సాంకేతికను ఉపయోగించి మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి 2 టౌన్ యస్.ఐ నాగరాజు,కానిస్టేబుల్ బాలకోటినీ డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ 2 టౌన్ సిఐ పి.యన్.డి ప్రసాద్,యస్.ఐ నాగరాజు మరియు కానిస్టేబుల్ బాలకోటి పాల్గొన్నారు.

## ఎస్‌పిఆర్ విద్యార్థుల భారీ ర్యాలీ




**నకిరేకల్,జనవరి 25,ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ఎస్‌పిఆర్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఓటర్లను చైతన్యపర్చుతూ,నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్యగౌడ్, పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి,పాఠశాల విజనరీ శ్రీపతిరెడ్డి, సుందరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.